# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03

ఆదివారం
01.03.2026


# వికారాబాద్‌లో ఇఫ్తార్ విందులో పాల్గొన్న

- టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్
- తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

**నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

వికారాబాద్ : పవిత్ర రమజాన్ మాసం సందర్భంగా వికారాబాద్ పట్టణంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షులు, ఎమ్మెల్సీ శ్రీ మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్థానిక ముస్లిం సోదరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తల సమక్షంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. రంజాన్ మాసం శాంతి, సహనం, సేవా భావం మానవత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలో సౌభ్రాతృత్వం, సామరస్యం పెంపొందించడంలో ఇఫ్తార్ విందులు ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు పరస్పర గౌరవంతో కలిసిమెలిసి జీవించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ లౌకికవాదం, సామాజిక న్యాయం మరియు సమానత్వానికి కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో అన్ని మతాలకు సమాన గౌరవం కల్పించడం ప్రభుత్వం రాజకీయ పార్టీల బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, పట్టణ కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ విభాగం ప్రతినిధులు, యువజన నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



# చన్గోముల్ పాఠశాలలో సైన్స్ డే సంబరాలు నిర్వహించిన

- ప్రధానోపాధ్యాయులు డి చంద్రకాంత్ రావు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

జాతీయ వైజ్ఞానిక దినోత్సవం లో భాగంగా ఈరోజు(28/2/2026 )(శనివారం) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , చన్గోముల్ నందు సైన్స్ డే సంబరాలు నిర్వహించడం జరిగింది... దీనిలో భాగంగా విద్యార్థులకు సైన్స్ రంగోలి, సైన్స్ మోడల్స్ మేకింగ్ , వ్యాసరచన, సైన్స్ క్విజ్ మొదలైన పోటీలు నిర్వహించి. .. విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. చంద్రకాంత్ రావు . డి హన్మంత్ రెడ్డి సైన్స్ ఉపాధ్యాయులు ప్రసాద్ రావ్, ప్రశాంత్ కుమార్,మున్వర్ సుల్తానా , షరీఫ్ ,హరికృష్ణ వెంకటయ్య , కిషోర్ బాబు , రాజు ,క్రిష్ణయ్య ,మౌనిక , కిష్టయ్య జన్యా ఫౌండేషన్ తరపున యాదయ్య పాల్గొన్నారు ..బహుమతులు పొందిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు అభినందించారు..



# రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నా మైనంపల్లి హనుమంతరావు

**మల్కాజిగిరి నీలగిరి వార్త**

మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు మైనంపల్లి హనుమంతరావు తరచుగా నియోజకవర్గంలోని ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటరు మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు పేర్కొంనరుమన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ఇలాంటి కళ్యాణ మహోత్సవాలు భక్తిభావాన్ని, ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, అమ్మవారి ఆశీస్సులతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని హామీ ఇచ్చారు మల్కాజిగిరి అభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.




# నాపరాతి పరిశ్రమకు తగ్గనున్న ఆర్థిక భారం

- ఎమ్మెల్యే ను సన్మానం చేసిన స్టోన్ మర్చంట్స్ వెల్ఫేర్ , మండల క్వారీ ఓనర్స్ వెల్ఫేర్ సభ్యులు

**తాండూరు, ఫిబ్రవరి 28 నీలగిరి వార్త :**

తాండూరు నాపరాతి పరిశ్రమకు విద్యుత్ ఆర్థిక భారం తగ్గనుంది. నాపరాయి పరిశ్రమపై విధిస్తున్న విద్యుత్ యూనిట్ల ఆర్థిక భారం తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చేస్తున్న కృషితో తగ్గబోతోంది. దీంతో శనివారం తాండూరు స్టోన్ మర్చంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్, మండల క్వారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు హైదరాబాద్ లో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి విద్యుత్ శాఖ ఉన్నతధికారులను నివేదిక అందజేశారు. దీంతో ప్రభుత్వం నాపరాతి పరిశ్రమల విద్యుత్ యూనిట్లపై ఆర్థిక భారం తగ్గించేందుకు అంగీకారం తెలపడంతో పాటు ఇప్పటి వరకు వసూలు చేసిన మొత్తాన్ని రాబోయే బిల్లుల్లో సర్దు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆర్థిక భారం తగ్గడంతో స్టోన్ మర్చంట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నయూం, మండల క్వారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అబ్దుల్ రవూఫ్, అసోసియేషన్ ప్రతినిధులు కుంచెం మురళీధర్, సయ్యద్ హబీబ్, ఎంఏ సత్తార్, సయ్యద్ జుబేర్ లాల తదితరులు ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానం చేశారు.



# సన్ షైన్ పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**చండూరు, నీలగిరి వార్త ప్రతినిధి, ఫిబ్రవరి 28:**

స్థానిక సన్ షైన్ పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులుగా ఒక్కరోజు బాధ్యతలను అత్యంత సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రతిరోజు పాఠశాల నిర్వహణలో ఉపాధ్యాయుల బాధ్యత ఏ విధంగా ఉంటుందని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఒక్కరోజు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మాట్లాడుతూ గురువు యొక్క కష్టం అనేది తెలుసుకోవడం జరిగింది అని గురువులను మరొకసారి మనస్ఫూర్తిగా అభినందించారు. అదేవిధంగా మాక్ అసెంబ్లీలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరియు ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు వంటి నాయకుల వేషధారణలో వేడుకను రక్తి కట్టించారు. అదేవిధంగా పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలతో అలంకరించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ కోడి వెంకన్న మాట్లాడుతూ స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా పాఠశాల నిర్వహణలో ఉన్నటువంటి బరువు బాధ్యతలను విద్యార్థినీ విద్యార్థులు తెలుసుకోవడం ద్వారా పాఠశాలలో ప్రవర్తించే తీరులో



మార్పు రావాలని కోరుకున్నారు. అదేవిధంగా సమాజంలో జరుగుతున్న రాజకీయ అవగాహనను కలిగి ఉండడం ద్వారా విద్యార్థులు సర్వతో ముఖాభివృద్ధులు కాగలరని అభిలషించారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని యొక్క ప్రాముఖ్యతనువివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మా, ప్రిన్సిపాల్ రవికాంత్, వినయ్, లతీఫ్ పాషా, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, ఒక్కరోజు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా షాద్‌నగర్ వాసవి, వనిత క్లబ్‌ల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం

- ముఖ్య అతిథులుగా హాజరైన ఇంటర్నేషనల్ క్లబ్ ప్రతినిధులు
- అంతర్జాతీయ స్థాయిలో షాద్‌నగర్ క్లబ్ సేవలకు గుర్తింపు

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్‌నగర్, ఫిబ్రవరి 28:**

స్థానిక సాయి కృష్ణ ( నక్షత్ర) మహబూబ్నగర్ రోడ్డు ఫంక్షన్ హాల్‌లో వాసవి క్లబ్ షాద్‌నగర్ మరియు వనిత క్లబ్ షాద్‌నగర్ 2026 నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం శనివారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మిట్టదూరయ్య, ఎ102గా క్లబ్ గవర్నర్ అల్లాది పరమేశ్వర్ ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**నూతన కార్యవర్గ బాధ్యతలు:**

క్లబ్ గవర్నర్ అల్లాది పరమేశ్వర్ నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. 2026 సంవత్సరానికి గాను బాధ్యతలు స్వీకరించిన వారు:

**వాసవి క్లబ్ షాద్‌నగర్:**

అధ్యక్షులుగా గుంత సత్యనారాయణ, కార్యదర్శిగా గజవాడ యశ్వంత్, కోశాధికారిగా సోమ శ్రీనివాస్.

**వనిత క్లబ్ షాద్‌నగర్:**

అధ్యక్షురాలిగా బ్రుగుమల్ల చంద్రిక, కార్యదర్శిగా గజ్జల మహేశ్వరి, కోశాధికారిగా సిరిపురం శ్రీదేవి.

వీరితో పాటు క్లబ్ వివిధ విభాగాల బాధ్యులు, సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేశారు.

**అతిథుల ప్రసంగం:**

ఈ సందర్భంగా మిట్టదూరయ్య మరియు అల్లాది పరమేశ్వర్ మాట్లాడుతూ, షాద్‌నగర్ వాసవి మరియు వనిత క్లబ్‌లు చేపడుతున్న సేవా కార్యక్రమాలు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం అభినందనీయమని




కొనియాడారు. ఇంటర్నేషనల్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచవ్యాప్తంగా ఏటా వందలాది కోట్ల రూపాయల విలువైన సామాజిక సేవలు అందుతున్నాయని తెలిపారు. వాసవి క్లబ్ చేస్తున్న నిరుపమాన సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం పతకం ద్వారా సత్కరించడం క్లబ్ ప్రతిష్టను మరింత పెంచిందని వారు పేర్కొన్నారు.

**పాల్గొన్న ప్రముఖులు:**

ఈ వేడుకలో ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ దొంతు పాండురంగయ్య, అడిషనల్ ట్రెజరర్ సూరిశెట్టి నరసింహా గుప్తా, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రటరీ ఉప్పల శ్రీనివాస్, నీల విజయలక్ష్మి, డిస్ట్రిక్ట్ ట్రెజరర్ నర్సింలు, వాడకట్టు విజయకుమార్, గుడిపల్లి వెంకటరమణ, మాణిక్యం, ఆర్యవైశ్య అనుబంధ సంఘాల నాయకులు మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఆయేషా మీరా సంఘటన పట్ల చట్టం, న్యాయం, ధర్మం - కండ్లు మూసుకున్నాయా......?

- లేక అమ్ముడు పోయినయా........?
- చట్టాలు ఉన్నోళ్లకు చుట్టాలుగా అమ్ముడుపోతున్నాయా....?
- ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు) రాష్ట్ర కార్యదర్శి వై గీత

**నీల గిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

ఆయేషా మీరా సంఘటన 2007 డిసెంబర్ 27న విజయవాడకు సమీపంలోని ఇబ్రహీంపట్నం శ్రీదుర్గా లేడీస్ హాస్టల్‌లో జరిగిన బలాత్కారం, దారుణ హత్య ఘటన అపుడు 17 సంవత్సరాల ఫార్మసీ విద్యార్థి అయేషా మీరా ను హాస్టల్ లోపలి స్నానపు గదిలో కత్తిపోట్లతో దారుణంగా నరికివేసి, బలాత్కారానికి గురిచేసిన ఆమె హత్య కు కారనమైనటువంటి నిందితులను శిక్షించాలని న్యాయం కోసం 18 సంవత్సరాలుగా నిరీక్షించిన ఆమె తల్లిదండ్రులకు నేడు ఈ వ్యవస్థలు ఏం సమాధానం చెప్తున్నాయి. ఆయేషా మీరు తల్లిదండ్రులు ఆమెను చదువు కోసమని హాస్టల్లో చేర్పించి హాస్టల్ గది లోపల వాష్ రూమ్ రక్తపు మడుగులో తన కూతురు విగత జీవిగా ఉండడానికి చూసి తట్టుకోలేకపోయారు తమ కూతురు కు జరిగిన అన్యాయం మరొకరికి జరగకూడదు అని తన కూతురు చావుకు కారణం అయినటు వంటి వారిని శిక్షించాలని ఆమె పుట్టినప్పటి నుండి 17 సంవత్సరాలు ఆమెతో గడిపారు ఆమెకు న్యాయం చేయాలని చనిపోయిన తర్వత ఆమె వయసు కటే ఎక్కువే 18 సంవత్సరాలు న్యాయపోరాటం చేయడం జరిగింది. ఎంతో ఓర్పుతో న్యాయం కోసం ఎదురు చూస్తూ న్యాయపోరాటం చేసిన తల్లిదండ్రులకు నేడు అన్యాయం జరిగింది. ఈ కేసులో నేరం ఎవరిది క్లియర్‌గా నిర్ధారణ కాకపోవడంతో, సీబీఐ కేసు మూసేసినట్లుగా అధికారికంగా ప్రకటించింది. ఇప్పటికి చాలా సంవత్సరాల తర్వాత కూడా ఆయేషా మీరా అవశేషాల్ని నేడు ఆమె తల్లిదండ్రులకు అప్పగించారు వారు ఇంకా న్యాయం దొరకలేదని, మైనార్టీ ప్రజలకు సరైన న్యాయం లేదు అని బాధతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కేసులో మొదటిసారి ఆమెకు ఫోరెన్సిక్ పోస్టుమార్టం జరిగింది ప్రధాన అనుమానితుడు సత్యంబాబు కొంతకాలం పోలీసుల ముందు నేరం ఒప్పుకున్నాడు, కానీ తర్వాత ఆధారాలు, ఫోరెన్సిక్ రిపోర్ట్ల కరెక్ట్ గా లేనందున అతను నిర్దోషిగా బయటపడ్డాడు. ఆయేషా మీరా హత్య కేసు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎంతటి సంచలనం సృష్టించిందో తెలిసిందే. హత్య జరిగిన రోజు నుంచి నేటి వరకు ఎన్నో మలుపులు తిరుగుతూ వస్తున్న ఈ కేసులో దోషి ఎవరనేది ఇప్పటికీ తేలలేదు. ఈ కేసులో అరెస్టయిన ప్రధాన అనుమానితుడు సత్యం బాబు సైతం నిర్దోషిగా బయటపడ్డాడు. దీంతో ఈ కేసు సీబీఐకి అప్పగించారు. అయితే, ఈ కేసుకు సంబంధించిన ఆధారాల రికార్డులు విజయవాడ కోర్టులో ధ్వంసం కావడంతో. తిరిగి వాటిని సేకరించడం సీబీఐకి సవాల్‌గా మారింది. దీంతో రీ-పోస్ట్ మార్టం నిర్వహించాలని సీబీఐ నిర్ణయించింది. దీనికి కోర్టు కూడా అనుమతి




ఇచ్చింది. సి బి ఐ విచారణ అనంతరం సుదీర్ఘ కాలం పాటు కొనసాగిన ఈ కేసు సరైన సాక్షాదారాలు లేవన్న కారణంతో క్లోజ్ చేయడం జరిగింది. రాజకీయ పలుకుబడితో మాజీ మంత్రి కోనేరు రంగారావు మనుమడు సతీష్ అతని స్నేహితులను ఈ కేసును నుండి తప్పించడానికి సాక్షాధారాలను సక్రమంగా సేకరించకుండా రాజకీయ అండదండలకు తల్లిగా వ్యవస్థలు అన్యయమైన తీర్పును చూసి ఆనంద పడుతున్నటువంటి పరిస్థితుల్లో ఆడపిల్లలకు రక్షణ ఇంకెక్కడున్నది అని అన్నారు.

# సన్ రైస్ మోడల్ స్కూల్ లో పోషకాహార దినోత్సవంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ

**నీలగిరి వార్త ప్రతినిధి**
**(టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

లిమంచి పోషకాహారం మీ శరీరానికి మరియు మనసుకు శక్తినిస్తుంది, దీర్ఘకాలిక ఆరోగ్యానికి మరియు వ్యాధి నివారణకు పునాదిగా పనిచేస్తుందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ అన్నారు.కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ సర్కిల్ దుండిగల్ లోని సన్ రైస్ మోడల్ స్కూల్ లో ఈరోజు పోషకాహార దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు విద్యార్థులకు తెలియజేస్తూ సరిగ్గా సమయానికి ఆహారం తీసుకోవాలని. ఆహారమే మీ ఔషధంగా ఉండనివ్వండి; మీ ఔషధమే మీ ఆహారమనీ తెలియజేశారు. మీరు తీసుకునే ఆహారం ఒక బ్యాంకు ఖాతా వంటిదని శరీరానికి మంచి ఆహార ఎంపికకు మంచి పెట్టుబడులు వంటివని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ జక్కుల శ్రీనివాస్ గారు, బీఆర్ఎస్ దుండిగల్ సర్కిల్ జనరల్ సెక్రెటరీ కొల్తూరు మల్లేష్ ముదిరాజ్, పాక్స్ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, ప్యాక్స్ డైరెక్టర్లు జీతయ్య, ఈ శ్రీనివాస్, యువ నాయకులు




విష్ణు, భాను, మరియు నాయకులు, స్కూల్ యాజమాన్యం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బి.ఏ.ఎం డిగ్రీ కళాశాల 35వ వార్షికోత్సవం: విద్యే సామాజిక మార్పుకు మూలం - దేవగిరి నవీన్

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్,**

స్థానిక షాద్ నగర్ పట్టణంలోని శ్రీ బి.ఏ.ఎం (దీూవీ) డిగ్రీ కళాశాల 35వ వార్షికోత్సవ వేడుకలు శనివారం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ యువ నాయకులు దేవగిరి నవీన్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థులు తమ ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో క్రమశిక్షణతో చదువుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. సమాజంలో వేళ్లూనుకున్న పేదరికాన్ని, అసమానతలను రూపుమాపాలంటే 'విద్య' ఒక్కటే మార్గమని ఆయన స్పష్టం చేశారు. ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించి, తమ తల్లిదండ్రులకు మరియు చదువుకున్న కళాశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని పిలుపునిచ్చారు.కళాశాల ప్రిన్సిపల్ పి.వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ.. 35 ఏళ్లుగా తమ కళాశాల ఎంతో మంది విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దిందని, భవిష్యత్తులో మరిన్ని విద్యా ప్రమాణాలతో ముందుకెళ్తామని తెలిపారు. ఈ వేడుకల్లో అధ్యాపక బృందం ఎలుకుర్తి నాగరాజు, కోటిరెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ గౌడ్, హేమంత్ కుమార్, నర్సింలు, నరసింహ చారి, రమేష్ గౌడ్, మనీవర్ధన్ రెడ్డి, మల్లికార్జున్, విజయ్




కుమార్, నీరటి మచ్చందర్, శ్రీకాంత్, రాజు, వెంకట్ రెడ్డి, సీనయ్య, సంగీత గారు పాల్గొన్నారు. వీరితో పాటు గౌతమి, భ్రమరాంబ, అమృతావళి, దివ్య మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**ముఖ్య విశేషాలు:**

ఘనంగా జరిగిన 35వ వార్షికోత్సవ సంబరాలు.ముఖ్య అతిథిగా పాల్గొన్న యువ నాయకులు దేవగిరి నవీన్. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణ.

# హయత్ నగర్ కాకతీయ గ్రూపులో మెగా హెల్త్ క్యాంపు

**హయత్ నగర్ నీలగిరి వార్త :**

విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువుతో పాటు వివిధ రంగాల్లో రాణిస్తారని, విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ ప్రతి సంవత్సరం కాకతీయ స్కూల్ హయత్ నగర్ లో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని, జన్మనిచ్చిన తల్లిదండ్రుల తరువాత వారి భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులు తీసుకుంటారన్నారు. తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నామని కాకతీయ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ సీతారాం రెడ్డి అన్నారు. శనివారం హయత్ నగర్ బ్రాంచ్ కాకతీయ పాఠశాలలో నీలాద్రి హాస్పటల్ హయత్ నగర్, ఐజోన్ ఐ హాస్పిటల్ సంతోష్ నగర్, హెల్తీ మౌత్ సొల్యూషన్స్ డెంటల్ క్లినిక్ సహకారంతో కాకతీయ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల కోసం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. కాకతీయ గ్రూప్ హయత్ నగర్




ప్రిన్సిపాల్ ఎన్.సతీష్ చంద్ర ఉచిత వైద్య శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వైద్య సిబ్బంది విద్యార్థులకు కంటి పరీక్షలు, దంత పరీక్షలు,సాధారణ వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులతో పాటు కళ్ళజోడు వారికి అవసరమైన వైద్య ఆరోగ్య సలహాలు అందజేయడం జరిగింది.



అనంతరం వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ బిడ్డలకు జన్మనిస్తే,ఆ పిల్లలను భావి భారత పౌరులుగా తీర్చే బాధ్యత తమ స్కూల్ యాజమాన్యం తీసుకుంటుందన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలనే లక్ష్యంతో చదువుతోపాటుగా అన్ని రంగాల్లో రాణించేలా వారిపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నామన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎన్. సతీష్ చంద్ర ఉచిత వైద్య శిబిరాన్ని దగ్గరుండి పర్యవేక్షించారు. విద్యార్థుల సమస్యలను దగ్గరుండి తెలుసుకొని వైద్యుల దృష్టికి ఈ విషయాలను తీసుకువెళ్లారు. ఉచిత వైద్య శిబిరానికి సహకరించిన నీలాద్రి హాస్పటల్ హయత్ నగర్ చైర్మన్ లు పిసాటి జితేందర్ రెడ్డి, పిసాటి ఉపేందర్ రెడ్డి, మేనేజర్ లింగం సందీప్ కుమార్ కు,ఐజోన్ ఐ హాస్పిటల్, హెల్తీ మౌత్ సొల్యూషన్ డెంటల్ క్లినిక్ యాజమాన్యానికి కాకతీయ గ్రూప్ ఆఫ్ స్కూల్స్, బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ శ్రీనివాస శర్మ, రాజేశ్వర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అధ్యాపక, అధ్యాపకేతర బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

# నాపై రాజకీయ కుట్రలు చేయడం సరైన పద్ధతి కాదు

- నాపై నిరాధార ఆరోపణలు చేయడం తగదు - తమపై బురదజల్లే ప్రయత్నం మానుకోవాలి - రాజకీయ లబ్ధి కోసమే కక్ష సాధింపు చర్యలు
- బి ఆర్ ఎస్ పార్టీ నవాబ్ పెట్ మండల అధ్యక్షుడు ఎ.దయాకర్ రెడ్డి

**నీల గిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**
**నవాబుపేట్ మండలం**

నాపై నిరాధారమైన ఆరోపణలు చేయడం తగదని బిఆర్ఎస్ పార్టీ నవాబ్ పేట్ మండల అధ్యక్షుడు ఎ దయాకర్ రెడ్డి అన్నారు. శనివారం నవాబ్ పెట్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఏ దయాకర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, కొందరు తమపై పనిగట్టుకొని బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రాజకీయ లబ్ధి కోసం కక్ష సాధింపు చర్యలు చేయడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. గత నెల రోజుల క్రితం ట్రాక్టర్ బోల్తా పడిన ఘటనలో ఉపాధి కోసం వచ్చిన అమ్మాయి చనిపోయిన ఘటనలో నన్ను బాధ్యులుగా చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన పేర్కొన్నారు. బాధితులు మీడియా ముఖంగా తమకు ఎలాంటి సంబంధం లేదని ఒప్పుకున్న నాపై కొందరు రాజకీయ లబ్దికోసం నిరాధార ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. పోలీసుల విచారణలో తమకు ఎలాంటి సంబంధం లేదని నిజనిర్ధారణ అయినప్పటికీ కొంతమంది నాపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. తమ ఎదుగుదలను చూసి ఓర్వలేని కొంతమంది నాయకులు నాపై ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా తమపై ఆరోపణలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని ఘాటుగా స్పందించారు.



# కామ్రేడ్ దుర్గయ్య గారికి నివాళులు అర్పించిన సిపిఐ నాయకులు

- సిపిఐ జాతీయ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి.

**నీలగిరి వార్త ప్రతినిధి**
**(టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

భారత కమ్యూనిస్టు పార్టీ కొత్తలాపూర్ మండలం మాజీ సాయం కార్యదర్శి దళిత కుల పోరాట సమితి నియోజకవర్గ అధ్యక్షులు కామ్రేడ్ దుర్గయ్య గారి మృతదేహానికి నేడు సిపిఐ పార్టీ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్రెడ్డి రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈటి నరసింహ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వివిఎస్ బోస్ గార్లు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా వారి కుటుంబానికి సంతాపాన్ని తెలియజేసి వారి మృతి పార్టీకి మరియు వారి కుటుంబానికి ప్రజలకు తీరని లోటని, తండ్రి నుండి వారసత్వంగా పార్టీలో పనిచేసే అనేక పదవులను అనుభవించి నిత్యం పేద ప్రజల కోసం సాయపడేవాడని, దుర్గయ్య గారి మృతితో పేద ప్రజలకు తీరని నష్టమని అలాంటి మంచి మనిషిని కోల్పోవడం బాధాకరమని అన్నారు. స్మశాన వాటిక కు పేదవాళ్లు వస్తే అది తక్కువ ఖర్చులతో దాహన సంస్కారాలను చేసి ప్రజల దగ్గర ఎలాంటి ఆర్థిక ఇబ్బందులను గురి చేయకపోయేవాడని చుట్టుపక్కల వాళ్లందరూ దుర్గయ్య పై మంచి అభిప్రాయం ఉండేదని అలాంటి వ్యక్తి ఆరోగ్యం పైన శ్రద్ధ చూపకపోవడం వల్ల అనారోగ్యంతో మృతి చెందడం తీరని బాధని వారికి వారి కుటుంబానికి సిపిఐ పార్టీ ఎల్లవేళల అండగా ఉంటుందని అన్నారు.ఈ



కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దామోదర్ రెడ్డి,సాయిలు గౌడ్,ఏసురత్నం, మండల కార్యదర్శి స్వామి,సహాయ కార్యదర్శులు హరినాథ్,రాములు, ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్, ప్రజానాట్యమండలి అధ్యక్షులు ప్రవీణ్,బాబు యువజన కార్యదర్శి వెంకటేష్ సిపిఐ నాయకులు సాధనంద్, నర్సింహారెడ్డి, సాయిలు, వెంకటేష్,సహదేవ రెడ్డి,మహిళా సమాఖ్య అధ్యక్షులు హైమావతి, సత్యవతి, మహేశ్వరి,డేనియల్,నర్సయ్య,యదన్న,రవి ,నాగేష్,శ్రీనివాస్ చారీ,శ్రీనివాస్ ల తో పాటు వందలాది మంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు జండాలు పట్టుకొని ర్యాలీ నిర్వహించడం జరిగింది.

# ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్ అన్నకు జన్మదిన శుభాకాంక్షలు

- వికారాబాద్ జిల్లా సీనియర్ నాయకులు జీ రవికుమార్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**


రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు కడిగాళ్ళ ప్రవీణ్ కుమార్ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించరు ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా సీనియర్ నాయకులు గుట్టకింది రవికుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ వికారాబాద్ మండల ఇంచార్జ్ చిట్టిగిద్ద కిష్టయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ నవాబుపేట్ మండల అధ్యక్షులు దాసరి సుధాకర్ మాదిగ మాదిరెడ్డి పల్లి మాజీ ఉపసర్పంచ్ కుమ్మరి రవీందర్ ఎమ్మార్పీఎస్ శంకర్ పల్లి మండల అధ్యక్షులు బండ్లగూడెం శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ మాదిరెడ్డిపల్లి గ్రామ అధ్యక్షులు శివలింగం మాదిగ ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆశీర్వదించారు.



# ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని కలిసిన నవాబ్ పేట్ మండల బీజేపీ నాయకులు

**నీల గిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

చిట్టిగడ్డ గుల్లగూడ రైల్వే స్టేషన్‌లో రైలు ఆపేందుకు ముందస్తుగా చర్యలు తీసుకున్నందుకు కృతజ్ఞతలు. స్టేషన్‌లో రైలు ఆగే విధంగా చర్యలు తీసుకోవాలని మేము సమర్పించిన వినతి పత్రంపై మీరు వెంటనే స్పందించి, ఇప్పటికే సెంట్రల్ అధికారులకు లేఖ పంపినట్లు తెలియజేయడం మాకు ఎంతో ఆనందాన్ని కలిగించింది. అలాగే మరి కొన్ని గ్రామ అభివృద్ధి కోసం అడగటం జరిగింది దానికి కూడా మన చేవెళ్ల ఎంపీ స్పందిస్తూ తన స్వంత నిధులతో అభివృద్ధి పనులు చేస్తా అని మాట ఇవ్వటం జరిగింది.ప్రజల సమస్యను గమనించి, ముందుగానే చర్యలు తీసుకోవడం మీ ప్రజాహిత దృక్పథానికి నిదర్శనం. మీ తక్షణ స్పందనకు మా ప్రాంత అభివృద్ధికి మీరు చూపుతున్న చొరవకు మా గ్రామ ప్రజల తరఫున హృదయపూర్వక ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నాము.భవిష్యత్తులో కూడా మీ సహకారం అందించాలని మండల నాయకులు మనవి చేశారు, ఈ కార్యక్రమం లో బీజేపీ చేవెళ్ల ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే కే.ఎస్ రత్నం , బీజేపీ మండలం అధ్యక్షులు చంద్రకాంత్ , బీజేపీ అసెంబ్లీ జాయింట్-కన్వీనర్ రమేష్ , దళిత మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు గలయ్య , వట్టి మీనాపల్లి సర్పంచ్ శేఖర్ రెడ్డి , చిట్టిగిద్ద సర్పంచ్ శ్రీధర్ , ఉప సర్పంచ్ గొల్లగూడెం మహేందర్ , చిట్టిగిద్ద అర్జున్ , నాగిరెడ్డి పల్లి దిరత్ రెడ్డి, వార్డ్ మెంబెర్స్ భీమ్ రెడ్డి , మల్లేశం , మండలం మాజీ దళిత మోర్చ అధ్యక్షులు శ్రీనివాస్ , నర్సిములు , రమేష్ మాణిక్యం పాల్గొన్నారు.



# మునగాల మండలకేంద్రంలో ఎస్సీ కాలనీ లో పౌర హక్కులదినోత్సవం

- ప్రజలు స్వేచ్ఛ సమానత్వం సోదర భావంతో మెలగాలి
- తహసిల్దార్ వి సరిత & ఎంపీడీవో కే రమేష్ దీన్ దయాల్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 28**

మునగాల:మండలకేంద్రంలోని స్థానిక ఎస్సీ కాలనీలోశనివారం పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమంలో,భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు.ఈసందర్భంగా అధికారులు తహసిల్దార్ వి సరిత, ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాల్, మాట్లాడుతూ,ప్రజలు స్వేచ్ఛ సమానత్వం సోదర భావంతో మెదగాలని కోరారు.కుల వివక్షత పై తమకు సమాచారం అందించాలనితెలిపారు.ఈకార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, గ్రామఉపసర్పంచ్, కాసర్ల వెంకట్,గ్రామ పెద్దలు నల్లపాటి శ్రీనివాస్,గ్రామపంచాయతీ కార్యదర్శిటిచంద్రశేఖర్,వార్డుసభ్యులు, జిపిఓ, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల కోడ్ ఉల్లంఘన కేసు

**హైదరాబాద్,ఫిబ్రవరి28 నీలగిరి వార్త ప్రతినిధి**

హైదరాబాద్‌లోని నాంపల్లి ప్రజా ప్రతినిధుల కోర్టుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారం హాజరయ్యారు. గతంలో నమోదైన ఎన్నికల కోడ్ ఉల్లంఘన, కోవిడ్ నిబంధనల ఉల్లంఘన కేసుల విచారణ నేపథ్యంలో న్యాయమూర్తి ఎదుట ఆయన కోర్టులో హాజరై విచారణను ఎదుర్కొన్నారు. 2019లో జరిగిన హుజూర్‌నగర్ ఉప ఎన్నికల సమయంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా, అప్పటి ఎంపీలైన రేవంత్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి తరఫున భారీ ర్యాలీ నిర్వహించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ర్యాలీలో సుమారు 40 కార్లు, డీజే సౌండ్ సిస్టమ్‌లతో ప్రచారం నిర్వహించారని ఎన్నికల అధికారులు పేర్కొన్నారు. వారు ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని ఆరోపిస్తూ ఎన్నికల అధికారులు తెలిపారు. ఇక 2021లో కరోనా మహమ్మారి సమయంలో ఓ పబ్లిక్ మీటింగ్‌లో పాల్గొన్నారని కూడా రేవంత్‌రెడ్డిపై ఆరోపణలు ఉన్నాయి.పాటించకపోవడం వంటి అంశాలపై కేసులు నమోదు చేశారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో, నేషనల్ సైన్స్ డే లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు

## - కె.యం.ప్రతాప్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 281 రంగారెడ్డి నగర డివిజన్ పరిధిలోని నందానగర్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో, నేషనల్ సైన్స్ డే సందర్భంగా, పాఠశాల విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,కె.యం.ప్రతాప్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రతాప్ పాఠశాల విద్యార్థులను అభినందించారు.ప్రతాప్ మాట్లాడుతూ మన భారతదేశ శాస్త్రవేత్త అయినటువంటి సివి రామన్ గారు తన పరిశోధనను శాస్త్రవేత్తల సదస్సులో పరిశోధనలు చేసి చూపించారు, దీనిని రమన్ ఎఫెక్ట్ను అని అంటారు, ఈ రోజును నేషనల్ సైన్స్ డే గా నిర్వహించుకుంటున్నామన్నారు.ఆయన 1888 లో, తమిళనాడులోని తిరుచినాపల్లిలో జన్మించారన్నారు. ఆయనకు 1929 లో నైట్ హుడ్ అవార్డు తో బ్రిటిష్ వారు సత్కరించారన్నారు, 1930లో ప్రపంచ నోబుల్ కమిటీ వారు నోబెల్ అవార్డుతో సత్కరించారన్నారు, 1954లో భారత ప్రభుత్వం మొట్టమొదటి భారతరత్న అవార్డుతో సత్కరించిందన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ మేనేజ్మెంట్ వారు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# సీఎం సహాయనిధి పేదలకు గొప్పవరం

## - నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 283 డివిజన్ బి .జె .ఆర్ నగర్ వాసులు శ్రీమతి ఎం.డి నూర్జహాన్ గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ హాస్పిటల్ చికిత్స పొందుతున్నది చికిత్సకి సరిపడ్డ డబ్బులు లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రిదుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితురాలికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 1,75,000/- ల సీఎం సహాయనిధి - ఎల్వోసీ ని మంజూరి చేయించారు. రూ 1,75,000/- (ఒక లక్షల డెబ్బై ఐదు వేల రూపాయలు ) - ఎల్ వో సి మంజూరి పత్రాలను ఎం.డి నూర్జహాన్ కు ఈరోజు బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# అంగరంగ వైభవంగా వెల్చాల్ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం

## - భారీగా తరలివచ్చిన వివిధ గ్రామాల భక్తులు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

అంగరంగ వైభవంగా భక్తి శ్రద్ధలతో వెల్చాల్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం గ్రామ పెద్ద ల ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్ఛారణల తో నిర్వహించారు. శనివారం మోమిన్ పెట్ మండలంలోని వేల్చాల్ గ్రామ శివారులోని పులిలంక అడవి ప్రాంతంలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం జాతర మహోత్సవం నిర్వహించారు. పులిలంక గుట్టపైన లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం తరువాత వేలాదిమందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ దామోదర్, మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి, మున్నూరి కిరణ్ కుమార్, రఘువీరారెడ్డి, ప్రతాప్ రెడ్డి, సంజీవరెడ్డి, సమ్మయ్య, మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు స్థానిక నాయకులు దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# యుద్ధం వేళ పలు విమానాలకు ఆటంకం

**హైదరాబాద్,ఫిబ్రవరి28 నీలగిరి వార్త**

ఇరాన్-ఇజ్రాయిల్ మధ్య నెలకొన్న యుద్ధ పరిస్థితుల వల్ల శంషాబాద్ నుంచి వెళ్లాల్సిన పలు విమానాలు రద్దయ్యాయి. ఇప్పటికే 10 విమానాలు రద్దు కావడంతో ప్రయాణికులు నిరాశగా వెనుదిరిగారు. దేశంలో ఉన్న పలు ఎయిర్ పోర్ట్‌ల నుంచి ఇరాన్ ఇజ్రాయిల్ వెళ్ళే విమానాలు రద్దు కావడం గమనార్హం. ఇప్పటికే ఇరాన్, ఇజ్రాయిల్‌లో అన్ని ఎయిర్ పోర్ట్‌లు మూసివేశారు. ఇరాన్‌పై ఇజ్రాయెల్ ఆర్మీ దాడులు చేస్తుండగా.. ఖతార్, బెహ్రాయిన్, కువైట్, యూఏఈలో ఉన్న అమెరికా ఫోర్సెస్‌పై ఇరాన్ మిస్సైల్స్‌తో విరుచుకుపడుతున్న పరిస్థితులున్నాయి. ఈ పరిస్థితుల్లో ఖతార్, కువైట్, యూఏఈ దేశాలు ఎయిర్ స్పేస్ ను క్లోజ్ చేశాయి. ఖతార్ రాజధాని నగరం దోహాలో పెద్ద ఎత్తున పేలుడు సంభవించింది. ఖతార్ డిఫెన్స్ మినిస్ట్రీ ఈ మిస్సైల్ అటాక్?ను ధృవీకరించింది. దోహా నగరాన్ని ఇరాన్ మిస్సైల్స్ టా÷-గ్గ÷ట్ చేసినట్లు తెలిసింది. ఇజ్రాయెల్ కూడాఎయిర్ స్పేస్‌ను క్లోజ్ చేసింది. టెల్ అవీవ్ ఎయిర్ పోర్ట్‌కు రాకపోకలు నిలిచిపోయాయి. మార్చి 7 వరకు చెందిన విమానయాన సంస్థ లుఫ్తాన్సా తెలిపింది.

# గిరిజన బాలిక మరణం ఎవరికి పట్టదా... ?

- నెల రోజులైనా కదలని యంత్రాంగం
- బాధిత కుటుంబానికి భరోసా కరువు
- యజమానిని కాపాడుతున్న పోలీసులు

**తాండూరు, పిబ్రవరి 28 నీలగిరి వార్త :**

భారతదేశ సామాజిక వ్యవస్థలో కులాల పేరుతో మనిషికి మనిషికీ అంతరాలు ఉన్నాయి. ప్రజాస్వామ్య వ్యవస్థలో వాటికి చోటు లేదు. అయినప్పటికీ అంతరాలు అలాగే కొనసాగుతున్నాయి. ముఖ్యంగా అధికార యంత్రాంగం కూడా పురాతన నిచ్చెన మెట్ల వ్యవస్థకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది. అగ్రకులాలకు అన్యాయం జరిగినప్పుడు వేగంగా స్పందిస్తారు. శూద్ర, అతిశూద్రులకు జరిగితే పూర్తిగా నిర్లక్ష్యం చేస్తారు. అమానవీయ పద్ధతి పాటిస్తున్నారు. వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలం ముబారక్ పూర్ గ్రామంలో జనవరి 28న జరిగిన సంఘటన ఇందుకు నిలువెత్తు నిదర్శనం. ఓ అగ్రకుల భూ యజమాని బలవంతంగా పనిచేయించుకోవడంతో ట్రాక్టర్ ప్రమాదంలో గిరిజన బాలిక (14) సంవత్సరాల నిండని బాల కార్మికురాలు అక్కడికక్కడే మరణించింది. నెలరోజులు అవుతున్నా ఇప్పటివరకు అధికార యంత్రాంగం స్పందించలేదు. రాజకీయ నాయకులు కన్నెత్తి చూడలేదు. వివరాలలోకి వెళితే పెద్దెముల్ మండలం, చైతన్యనగర్ పూర్తిగా చెంచులు నివసించే గ్రామం. ఉపాధి లేక చాలామంది వలసలు వెళ్లి జీవనం సాగిస్తారు. ఇదే క్రమంలో మాదాసు లక్ష్మి, కిష్టయ్య దంపతులు వారి ముగ్గురు సంతానం వెంటబెట్టుకుని నవాబుపేట మండలం ముబారక్ పూర్ వెళ్లారు. అక్కడ అంతమొల్ల దయాకర్ రెడ్డి అనే భూ యజమాని వద్ద పనికి కుదిరారు. అతను ఆ గ్రామానికి మాజీ సర్పంచ్, ఎంపీటీసీ. ప్రస్తుతం టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. బాధిత తల్లి తండ్రులకు చిన్న పిల్లలు ఉండటంతో పెద్ద కూతురు అనూష (14) ను సహాయం నిమిత్తం వెంట తెచ్చుకున్నారు. దయాకర్ రెడ్డి ఆ బాలికను కూడా పనులు చేయాలని ఆదేశించారు. ఆ క్రమంలో జనవరి 28న అతని పొలంలో టమాటాలు తెంపడం కోసం ట్రాక్టర్ పై వెళ్తున్నారు. డ్రైవర్ అంతమొల్ల వెంకట్ రెడ్డి అజాగ్రత్తగా అతివేగంగా నడపడం వల్ల ట్రాక్టర్ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ట్రాలీ టైర్ తలపైకి ఎక్కడంతో అనూష అక్కడికక్కడే మృతి చెందింది. బాధితుల గ్రామానికి చెందిన గోపి మమత, ఎల్లయ్య గంగమ్మలు కూడా అక్కడే పనిచేస్తున్నారు. ఘటన పూర్తి వివరాలు బయటకు రాకుండా ఉండేందుకు దయాకర్ రెడ్డి వారిని అక్కడే బంధించారు. ఫలితంగా అనూష



అంత్యక్రియలకు కూడా వారు హాజరు కాలేకపోయారు. అతని చెర నుండి గంగమ్మ తప్పించుకుని బయటకు పడడంతో అసలు కథ ప్రపంచానికి తెలిసింది. అనంతరం బాధితులు, ఆ గ్రామ పెద్దలు అంబేద్కర్ ప్రజా సంఘం నాయకులను ఆశ్రయించారు. వారి సహకారంతో బాధితులు ఎస్సీ ఎస్టీ, మానవ హక్కుల కమిషన్ లను ఆశ్రయించారు. ఫిబ్రవరి 9న పై వివరాలు అన్నింటినీ పేర్కొంటూ ఫిర్యాదు చేశారు. ఆ వెంటనే తేరుకున్న దయాకర్ రెడ్డి దిద్దుబాటు చర్యలకు దిగారు. తాను ఎవరిని బంధించలేదని, తన వద్ద ఉన్న వారిని తీసుకెళ్లాలని బాధితుల గ్రామ పెద్దలను పిలిపించారు. వికారాబాద్ సమీపంలోని ఒక రహస్య ప్రాంతానికి తీసుకెళ్లారు. అక్కడ 50 మంది తన గుండాలతో వారందరిని బెదిరించారు. తనపై చేసిన ఫిర్యాదు తప్పు అని బాధితులచే మీడియా ముందు చెప్పించారు. ఇది సరిపోదు అన్నట్లుగా బాధితుల గ్రామానికి వెళ్లి ఈ ఘటనకు పూర్తి బాధ్యులు తన వద్ద పనిచేసిన అదే గ్రామస్తులని నమ్మించారు. గోపి ఎల్లయ్య లకు చెరో రెండు లక్షలు జరిమానా విధించారు. చట్టాన్ని తన చేతిలోకి తీసుకుని శిక్షలు అమలు చేశారు.దయాకర్ రెడ్డికే పోలీసుల మద్దతు ఈ ఘటనలో రాజకీయ నాయకుడిగా ఉన్న దయాకర్ రెడ్డికి పోలీసులు పూర్తిస్థాయిలో మద్దతుగా నిలుస్తున్నారు. నిరక్షరాశ్యురాలు, పేద మహిళ మాదాసు లక్ష్మి తన కూతురు మరణం గూర్చి ఫిర్యాదు చేయగా పోలీసులు దీనిని మామూలు యాక్సిడెంట్ కేసుగా మాత్రమే నమోదు చేశారు. బాలిక 14 సంవత్సరాలు అని ఎఫ్ఐఆర్ లో పేర్కొన్నప్పటికీ బాల కార్మికురాలిగా పరిగణించలేదు. ఆ చట్టాన్ని ఈ కేసులో పూర్తిగా విస్మరించారు. ఇదే విషయమే బాధితులు ఎస్సీ, ఎస్టీ మానవ హక్కుల కమిషన్లలో ఫిర్యాదు చేసినా ఇంతవరకు ఆదిశగా చర్యలు చేపట్టలేదు. పైగా ఆమె పని చేయడానికి వెళుతుందని ఎలా నిర్ధారిస్తామని ఓ పోలీసు అధికారి పేర్కొనడం ఎంతవరకు సమంజసం అని బాధితులు వాపోతున్నారు. ఇప్పటికైనా అనూష మరణానికి కారకులైన దయాకర్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ, బాలల హక్కుల చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.




మానవ హక్కుల సంఘానికి పిర్యాదు





ట్రాక్టర్ టైర్ కింద బాలిక మృతి, ఇన్ సెట్లో బాలిక ఫైల్ ఫోటో

### స్పందించని అధికార యంత్రాంగం

ఓ గిరిజన బాలిక పని ప్రదేశంలో మరణిస్తే ఇప్పటివరకు ఏ ఒక్క అధికారి కూడా స్పందించలేదు. నెలరోజులు గడుస్తుంది. తహసిల్దార్ నుంచి కలెక్టర్ వరకు ఐటిడిఏ అధికారులు కూడా వెళ్లలేదు. ఆ కుటుంబానికి భరోసా ఇవ్వలేకపోయారు. ఈ పూర్తి ఘటనలో అధికారులు కూడా పరోక్షంగా బాధ్యులవుతారు. గిరిజనులకు ఉన్నచోటే ఉపాధి కల్పించి వలసలు నివారించడం ఐటీడీఏ లక్ష్యం. ఇది పూర్తిగా కలెక్టర్ పర్యవేక్షణలో జరగాలి. అది చేయకపోవడం వల్లనే ఇక్కడ ప్రజలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లి జీవించాల్సి వస్తుంది. ఈ క్రమంలోనే అనూష మరణం సంభవించింది. వారి పిల్లలు విద్యకు దూరమవుతున్నారు. ఫలితంగా తరతరాలుగా ఇక్కడి చెంచులు వ్యవసాయ కూలీలుగా, ఇతర కార్మికులుగా మిగిలి పోతున్నారు. వారి జీవితాలు అంధకారంలో మునిగిపోతున్నాయి. అధికారులు ఇప్పటికైనా స్పందించి ఆ గ్రామాన్ని సందర్శించి బాధిత కుటుంబానికి సామాజిక ఆర్థిక భరోసా కల్పించి ఆ గ్రామంలో వలసలు నివారించేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

### కేసు నుండి తప్పించుకునేందుకు ప్రయత్నాలు

ఈ కేసు నుండి ఎలాగైనా తప్పించుకోవాలని దయాకర్ రెడ్డి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. తనకున్న రాజకీయ సామాజిక ఆర్థిక పలుకుబడిని పూర్తిస్థాయిలో వినియోగిస్తున్నారు. తనపై ఫిర్యాదు చేసిన బాధితులను పోలీసుల వద్దకు తీసుకెళ్లి భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. కేసు రాజీ కావాలని నిత్యం బెదిరింపులకు పాల్పడుతున్నారు. అభాగ్యులైన వారు చేసేది లేక కన్న కూతురు ప్రాణాలు పోయినా ఈ యజమాని కుట్రలో నలిగిపోతున్నారు. కానీ బాల కార్మికురాలి మరణం ప్రస్తుతం సామాజిక సమస్య. ఇందుకు సమాజం స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇలాంటి వారి నుండి పేదలను రక్షించాల్సిన బాధ్యత అధికారులు, ప్రజలు, ప్రజాసంఘాల నాయకులపై ఉంది.

### బాధితులకు న్యాయం జరిగే వరకూ పోరాటం

భూ యజమాని దయాకర్ రెడ్డి నిర్వాకం, అధికార యంత్రాంగం నిర్లక్ష్యం కారణంగా చేతికి అంది వచ్చిన అనూష మరణం ఈ సమాజానికి సిగ్గుచేటని అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం అన్నారు. ఆ కుటుంబానికి న్యాయం జరిగే వరకూ బాధ్యులపై చర్యలు తీసుకునే వరకు తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఇప్పటికైనా పోలీసులు ఈ కేసులో నిష్పక్షపాతంగా, సమగ్ర విచారణ చేసి బాధ్యులకు శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# వనస్థలిపురంలో ఘనంగా సెవెన్ ఓక్స్ పెట్ హాస్పిటల్ ప్రారంభోత్సవం

- ముఖ్య అతిధులుగా హాజరై ప్రారంభించిన మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి
- తొలి 'ఫియర్ ఫ్రీ' సర్టిఫికెట్ పొందిన హాస్పిటల్ సెవెన్ ఓక్స్ పెట్ హాస్పిటల్ - ఫౌండర్ అండ్ చైర్మన్ శ్రీ రెడ్డి

**హయత్ నగర్ నీలగిరి వార్త**

వనస్థలిపురం పనామా చౌరస్తా దగ్గర లో నూతనంగా ఏర్పాటు చేసిన సెవెన్ ఓక్స్ పెట్ హాస్పిటల్ కి ముఖ్య అతిధిగా చేవెళ్ల మాజీ పార్లమెంట్ సభ్యులు రంజిత్ రెడ్డి, ఎల్బీ. నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిలు హాజరై ఫౌండర్ అండ్ చైర్మన్ శ్రీ రెడ్డి , కో-ఫౌండర్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సంధ్య రెడ్డిలతో కలిసి శనివారం ఘనంగా ప్రారంభించారు.అనంతరం హాస్పిటల్ లోని ఆధునిక సాంకేతిక పరికరాలను, ల్యాబ్ ను వీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. .ఎల్బీ.నగర్ నియోజకవర్గంలో మొదటి సారిగా వనస్థలిపురం ఏరియా లో జంతువుల ఆరోగ్య పరిరక్షణ కోసం పెట్ హాస్పిటల్ ని ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు . జంతువులను కూడా ప్రేమతో చూసుకుంటూ వాటికి మెరుగైన వైద్యాన్ని అందించాలని సూచించారు. పెంపుడు జంతువులు కూడా మన కుటుంబ సభ్యులే అని, వాటి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరమని పేర్కొన్నారు. ఎల్బీనగర్ పరిసర ప్రాంత జంతు ప్రేమికులకు ఇది ఒక శుభవార్తగా భావించవచ్చని తెలిపారు . అనంతరం చైర్మన్ శ్రీ రెడ్డి, ఎండి సంధ్య రెడ్డి లు మాట్లాడుతూ.. వనస్థలిపురం విజయవాడ హైవే రోడ్డుకి తమ యొక్క 3వ బ్రాంచ్ ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. మొదట బ్రాంచ్ జూబ్లీహిల్స్ లో, 2వ బ్రాంచ్ ను కొంపల్లి లో ఏర్పాటు చేసి వేల పెంపుడు జంతువులకు చికిత్స అందించామని తెలిపారు. తమ హాస్పిటల్ లో ఆధునిక సాంకేతిక పరికరాలతో కూడిన సాధారణ ఆరోగ్య పరీక్షలు




టీకాలు, శస్త్ర చికిత్సలు, మల్టీ స్పెషాలిటీ 24 గంటల సేవలు, డి వార్నింగ్, పెట్ గ్రోమింగ్ ల్యాబ్ టెస్టులు వంటి అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అనుభవజ్ఞులైన వెటర్నరీ డాక్టర్లు శిక్షణ పొందిన సిబ్బంది ద్వారా నాణ్యమైన వైద్య సేవలు అందిస్తామని హామీ ఇచ్చారు. పెంపుడు జంతువులను కుటుంబ సభ్యుల చూసుకునే వారికి ఈ హాస్పిటల్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. జంతువులకు చికిత్స అందించే విధానానికి గుర్తింపుగా భారతదేశంలో తొలి "ఫియర్ ఫ్రీ" సర్టిఫికెట్ పొందిన పెట్ హాస్పిటల్ గా సెవెన్ ఓక్స్ పెట్ హాస్పిటల్ ఉందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సరూర్ నగర్ మాజీ ఎంపిపి జిల్లెల కృష్ణా రెడ్డి, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వీరమళ్ళ రామ్ నరసింహ గౌడ్, జక్కిడి రఘు వీర్ రెడ్డి, ముద్ద పవన్, రవి ముదిరాజ్, ముద్ద కళ్యాణ్, యదాశంకర్, స్థానిక ప్రజలు, జంతు ప్రేమికులు పాల్గొని హాస్పిటల్ సేవలును వీక్షించారు.

# ఆకస్మికంగా పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ.!

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం చిన్న చిలకమర్రి ప్రాథమిక పాఠశాలను ఫరూక్ నగర్ మండల విద్యాధికారి టి.మనోహర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు తరగతి గదిలో విద్యార్థుల యొక్క సామర్థ్యాలను పరిశీలించారు అనంతరం విద్యార్థుల హాజరు శాతం ఉపాధ్యాయుల యొక్క సమయపాలనకు సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించారు ఉపా ధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థులకు విద్యను అందించాలని సూచించారు.



# ఘనంగా పుడమి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వార్షికోత్సవ వేడుకలు

- ముఖ్య అతిథులుగా మాజీ స్పీకర్ మధుసూదనాచారి, సినీ నటుడు గుండు సుదర్శన్, సినీనటి సంధ్య జనక్

**హయత్ నగర్ నీలగిరి వార్త:**

పుడమి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ యాజమాన్యం ఎమినెంజా పేరుతో వార్షికోత్సవ వేడుకలను ఆటోనగర్ లోని కర్నాటి గార్డెన్స్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ స్పీకర్ మధుసూదనాచారి, సినీ నటుడు గుండు సుదర్శన్, సినీనటి సంధ్య జనక్ ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజలను తీసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ స్పీకర్ మధుసూదనా చారి మాట్లా డుతూ. .నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులను మానసికంగా, శారీరకంగా బలంగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించాలన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. విద్యార్థులలో కనిపిస్తున్న క్రమశిక్షణ, వినయం ఈ పాఠశాల యొక్క ఉన్నతమైన విలువలను ప్రతిబింబిస్తున్నాయన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా పుడమి స్కూల్స్ ఉత్తమ ఫలితాలు సాధిస్తుండడాన్ని ఆయన అభినందించారు. చదువుతో పాటు నైతిక విలువలను, దేశభక్తిని నూరిపోస్తున్న ఈ పాఠశాల నిజమైన జ్ఞాన దేవాలయం అని కొనియాడారు. స్కూల్ డైరెక్టర్లు శ్రీనివాస్ యాదవ్, వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ..నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులను మానసికంగా, శారీరకంగా బలంగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. తల్లిదండ్రులు కూడా పిల్లల



చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. స్కూల్ అభివృద్ధి కోసం యాజమాన్యం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని, నాణ్యమైన విద్య అందించడమే తమ సంకల్పమని చైర్మన్ తెలిపారు. విద్యార్థులు ప్రతిభతో పాటు సామాజిక బాధ్యత కలిగిన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. తమ పాఠశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు ఎంతోమంది ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వార్షిక నివేదికను చదివి వినిపించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. విద్యార్థుల నృత్యాలు, నాటికలు అలరించాయి. ఈ కార్యక్రమంలో టీచర్లు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నారాయణ స్కూల్ నందు ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక నారాయణ స్కూల్ నందు సైన్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. అనేక సాంకేతిక అంశాలకు సంబంధించిన ప్రయోగాలను విద్యార్థులు ప్రదర్శించారు. మానవ శరీర భాగాలు, అవి పనిచేసే విధానాన్ని విద్యార్థులు ప్రదర్శించారు. నవగ్రహాలు, భూమి, చంద్రుడు సూర్యుడు ఇంకా అనేక వైజ్ఞానిక ప్రదర్శనలు ప్రదర్శించారు. ప్రకృతిని, నీటిని ఎలా సంరక్షించుకోవాలి , గాలి కాలుష్యం కాకుండా ఎలా చూసుకోవాలి, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రదర్శనను పాఠశాల ఏజిఎమ్ రమేష్ రెడ్డి తిలకించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డిజిఎం వెంకట రమణారెడ్డి, ప్రిన్సిపాల్ శ్వేత, పుష్పలత, ఎవొ రహిముద్దిన్, శంకర్, ఎడి నాగరాజు, వెంకన్న, టెన్త్ క్లాస్ ఇంచార్జ్ రవీందర్,, సైన్స్ టీచర్లు నజీర్,సతీష్,ఆనంద్, శ్రీనివాస్, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.




# జే కే ఎమ్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

- పదవ తరగతి పాఠశాల విద్యార్థులకు చెక్కులు పంపిణీ
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న నవాబుపేట్ సర్పంచ్
- గాజుల గూడెం సర్పంచ్ నరసింహ రెడ్డి

**నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**నవాబు పెట్ మండలం**

మండల పరిధిలోని. నవపేట్ పాఠశాలలో జెకె ఎమ్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది దీనికి ముఖ్య అతిథిగా నవాపేట్ సర్పంచ్ గాజులగూడెం సర్పంచ్ పాల్గొనడం జరిగింది. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయిలో కష్టపడి చదువుకోని మంచి ఉద్యోగాలు సాధించి కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అదేవిధంగా పాఠశాలలు ప్రతి పేద విద్యార్థికి జేకే ఎం ఆర్ ఫౌండేషన్ తరపున ఇస్తున్నటువంటి చెక్కులకు ఎంతో ఆదరణ ఉంటుందని ఆయన అన్నారు. ఇలాంటి మంచి పనులు చేస్తున్న ప్రతి ఒక్కరికి హాట్సాఫ్ అని ఆయన పేర్కొన్నారు జిల్లాలోని వివిధ మండలాలలోని ప్రభుత్వ పాఠశాలలో మొదటి స్థానంలో పదవ తరగతి విద్యార్థులకు మొదటి స్థానంలో పాసైన విద్యార్థులకు ప్రతి పాఠశాల గ్రామపంచాయతీలకు 2500 చెక్ రూపంలో ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు అదేవిధంగా గత పది సంవత్సరాలుగా జిల్లాలోని ప్రతి పాఠశాలలో ప్రతి పేద విద్యార్థికి ఈ యొక్క చెక్కుతో ఎంతో సహాయ సహకారాలు అందించడంలో జెకె ఎం ఆర్ ఫౌండేషన్ ముందుంటుందని పేర్కొన్నారు



.అదేవిధంగా గత పది సంవత్సరాలుగా కొన్ని పాఠశాలలో వాటర్ ప్లాంట్లు టేబుల్స్ బెంచీలు బోర్ లాంటివి ఎన్నో కార్యక్రమాలు చేసి పాఠశాలను అభివృద్ధి పనులు నడిపించడంలో జెకె ఎం ఆర్ ఫౌండేషన్ పనిచేస్తుందని అన్నారు సర్పంచ్ చేతుల మీదుగా ఎర్రవల్లి గ్రామానికి చెందిన దివ్యకు చెక్కున అందించడం జరిగిందని కస్తూరిబా పాఠశాల లోని విద్యార్థికి చెక్కును ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నవాబుపేట్ మండల అధికారి ఎంఈఓ అబ్దుల్ రహమాన్ కస్తూర్బా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ శ్రీలత ప్రధానోపాధ్యాయులు మల్లేశం ఉప సర్పంచ్ లక్ష్మి శ్రీశైలం , వీరితోపాటు స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపిల్ డయాగ్నస్టిక్స్ అండ్ స్కాన్ సెంటర్ సీజ్

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పెండెం వెంకటరమణ

ఆపిల్ స్కానింగ్ సెంటర్ లో సోనాలజిస్ట్ గా పనిచేస్తున్న డా. సోమ కిరణ్ విషయమై హైకోర్టు ఉత్తర్వుల మేరకు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్, సూర్యాపేట అధ్యక్షతన పునర్విచారణ నిర్వహించబడినది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కమిటీ సమగ్రంగా విచారణ జరిపి, డా. సోమ కిరణ్ సోనాలజిస్ట్ గా ప్రాక్టీస్ చేయుటకు అర్హులు కాదని తేల్చినదని, కమిటీ నివేదిక ఆధారంగా సంబంధిత నిబంధనల ప్రకారం ఆపిల్ దయాగ్నస్టిక్స్ అండ్ స్కాన్ సెంటర్ ను తేదీ 28.02.2026 శనివారం రోజున జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారులు సీజ్ చేశారు. జిల్లాలో చట్టవిరుద్ధంగా అల్ట్రాసౌండ్ / స్కాన్ సేవలు అందిస్తున్న వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పెండెం వెంకటరమణ తెలిపారు. ప్రజలు ఇటువంటిఅనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన పక్షంలో సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు.



# లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రి పంపిణీ

- ఇదంపల్లి జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో 21మంది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

**దేవరకొండ నీలగిరి వార్త**

లయన్స్ క్లబ్ ద్వారా పదవ తరగతి పరీక్షలు రాస్తున్న ప్రతి విద్యార్థి మేధస్సుకు పదును పెట్టి మంచి ఉత్తీర్ణత సాధించాలని లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ నల్ల మాద నారాయణరెడ్డి అన్నారు.శనివారం దేవరకొండ మండలంలోని ఇదంపల్లి జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో తన గాజుల రాజేష్ తన పుట్టినరోజు సందర్భంగా ఆర్థిక సహాయంతో పాఠశాలలో 21 మంది పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. అనంతరం పరీక్షల అంటే భయం విడాలని పర్యావరణం పరిరక్షణ చిన్న పిల్లల్లో క్యాన్సర్ పై అవగాహన చేశారు . గాజుల రాజేష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నతమైన కలలు కనని వాటిని నెరవేర్చడం కోసం సాధన చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ప్రధాన కార్యదర్శి లకుమారపు మల్లయ్య, జెడ్ సి వనం శ్రీనివాసులు , ఎం జె ఎఫ్ డి సి గాజుల రాజేష్, ప్రధానోపాధ్యాయుడు అక్బర్, బి చంద్రమౌళి, ఆర్. వెంకటయ్య, కే .విజయలక్ష్మి, వి. హరికుమార్, డి. కవిత, వి. నాగమణి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# లిటిల్ ఫ్లవర్ అప్పర్ ప్రైమరీ స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవం

**దేవరకొండ నీలగిరి వార్త**

విద్యార్థులలో పరిశోధనసశక్తి ని పెంపొందించేందుకు జరుపుకునే ప్రత్యేకమైన రోజు జాతీయ సైన్స్ దినోత్సవం అని లిటిల్ ఫ్లవర్ అప్పర్ ప్రైమరీ స్కూల్ కరస్పాండెంట్ చేరుపల్లి రాజేష్ అన్నారు. జాతీయ సైన్సు దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం పాఠశాలలో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్ర సాంకేతికతలో సివి రామన్ నోబెల్ బహుమతి అందుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ సాంకేతిక ప్రదర్శనలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




# లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రి పంపిణీ

- చందంపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 28 మంది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ
- కస్తూర్బా పాఠశాల లో 45 మంది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

**చందంపేట దేవరకొండ నీలగిరి వార్త**

లయన్స్ క్లబ్ ద్వారా విద్యార్థులలో విజ్ఞాన అవగాహన కార్యక్రమలతో పాటు సంస్కారం మార్పు కోసం తీసుకురావడంతో పాటు ప్రస్తుత పోటీ ప్రపంచాన్ని జయించాలని లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ నల్ల మాద నారాయణరెడ్డి అన్నారు. శనివారం చందంపేట మండలంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో 28 మంది విద్యార్థులకు కస్తూర్బా గాంధీ పాఠశాలలో 45 మంది విద్యార్థినిలకు ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్.రాము చౌహాన్ ఆర్థిక సహాయంతో పాఠశాలలో మంది పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. అనంతరం పరీక్షల అంటే భయం విడాలని పర్యావరణం పరిరక్షణ చిన్న పిల్లల్లో క్యాన్సర్ పై అవగాహన చేశారు . సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహాన్ మాట్లాడుతూ పదవ తరగతి అనంతరం జీవితంలో స్థిరపడడానికి మార్గాలను ఎంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు గీతారాణి ,కస్తూర్బా పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ జ్యోతి, లకుమారపు మల్లయ్య, వనం శ్రీనివాసులు , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# అలరించిన స్వపరిపాలన దినోత్సవం విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**నీలగిరి వార్త గరిడేపల్లి**

గరిడేపల్లి మండలంలోని అప్పన్నపేట మండల ప్రాధమిక పాఠశాలలో విద్యార్థులు వేషాదరణ పాత్రతో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవం శనివారం పలువురిని అలరించింది ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరోజు పరిపాలనలో భాగంగా వారికి కేటాయించిన పదవుల్లో అద్భుతంగా కొనసాగారు ఉపాధ్యాయులు విద్యాబోధన గావించారు. పాఠశాల చైర్మన్ గా ఒకరోజు పరిపాలనలో భాగంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు బి వెంకటేశ్వర్లు , ఉపాధ్యాయులు బి సైదిరెడ్డి అభినందనలు తెలిపి బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# మిర్యాలగూడ ఎస్ ఆర్ డి జి స్కూల్లో సైన్స్ ఫెయిర్

**నీలగిరివార్త /మిర్యాలగూడ /ఫిబ్రవరి 28**

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ లో ఎస్ఆర్ డిజి స్కూల్లో సైన్స్ ఎక్స్పో ఘనంగా నిర్వహించబడింది విద్యార్థులు శాస్త్ర సంబంధ విభిన్న ప్రాజెక్ట్లు ప్రదర్శిస్తూ నూతన ఆవిష్కరణలో తమ ప్రతిభను చాటుకున్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ జానీ విద్యార్థులను ప్రోత్సహిస్తూ సృజనాత్మక ఆలోచనలు అభివృద్ధి చేయడంలో ఈ కార్యక్రమం ఎంతగా సహాయపడిందో వివరించారు. ఈ ప్రదర్శనలో రోబోటిక్స్, ఎలక్ట్రానిక్స్ ఎకో ఫ్రెండ్లీ ప్రాజెక్టులు శాస్త్ర మోడల్స్ ఉంటే విభిన్న అంశాలు చూపించబడ్డాయి. అత్యుత్తమ ప్రాజెక్టులకు సర్టిఫికెట్లు ట్రోఫీలు ఇవ్వబడ్డాయి విద్యార్థులు సైన్స్ ఎక్స్ పో ద్వారా ద్వారా కొత్త ఆలోచనలు పరిశోధనాత్మక పెరిగిందని ప్రిన్సిపాల్ తెలిపారు. ధర్మనాయక్, జోనల్ స్నేహలత పాల్గొన్నారు.




# శ్రీ శ్రీ సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ శంకర్ నాయక్

**నీలగిరి వార్త / మిర్యాలగూడ/ ఫిబ్రవరి 28**

సూర్యాపేట జిల్లాలోని చివేముల మండలం లక్ష్మీ నాయక్ తండ లోని ఆ తండా పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించిన లిశ్రీ శ్రీ సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో, ఎమ్మెల్సీ&ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ లికేతవత్ శంకర్ నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించి భోగ్ బండార్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గిరిజన నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు..



# 16వ వార్డు కౌన్సిలర్ రుప్ల నాయక్ కు ఘన సన్మానం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణం అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం కోసం ఇటీవల నూతనంగా ఎన్నికైన దేవరకొండ పట్టణ చైర్ పర్సన్ వైస్ చైర్ పర్సన్ కౌన్సిలర్లను దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం స్పోర్ట్స్ అసోసియేషన్ భవనంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా 16 వ,వార్డు కౌన్సిలర్ కేతావత్ రూప్ల నాయక్ ను స్పోర్ట్స్ అసోసియేషన్ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# గ్రామ అభివృద్ధిలో తోడ్పడుతా:ఎమ్మెల్సీ కోటిరెడ్డి

**నీలగిరివార్త /నాగార్జునసాగర్ / ఫిబ్రవరి 28**

నాగార్జునసాగర్ నియోజకవర్గం...... నిడమనూరు మండలం, ఊట్కూరు గ్రామంలో.....స్త్రీ, శిశు సంక్షేమ భవన నిర్మాణ పనుల శంకుస్థాపనకు ముఖ్యఅతిథిగా హాజరైన......లిబినల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి ఊట్కూరు గ్రామంలో ఎంజి ఎన్ ఆర్ ఇజి ఎస్ నిధులతో 20 లక్షల రూపాయల వ్యయమంతో స్త్రీ,శిశు సంక్షేమ భవన నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ మరియు గ్రామ పెద్దలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ..... నాగార్జునసాగర్ నియోజకవర్గ గ్రామపంచాయతీలలో.... గ్రామాల అభివృద్ధిలో తన వంతు కృషి ఉంటుందని,గ్రామాభివృద్ధిలో తోడ్పడు తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో.......గ్రామ సర్పంచ్ కురుమేటి వసుమతి నర్సింహా, ఉప సర్పంచ్ బుచ్చాల నాగార్జున, మాజీ పాక్స్ డైరెక్టర్ కేశబోయిన జానయ్య గౌడ్,మాజీ ఎంపీటీసీ బత్తిని రాధా నరేందర్,రైతు బంధు సమితి అధ్యక్షులు....మేరెడ్డి సత్య నారాయణ రెడ్డి,వార్డ్ మెంబర్స్....నర్సింగ్ కృష్ణయ్య, నర్సింగ్ మమత మహేష్, బాసిపాక రూపవిజయ్,గ్రామ సీనియర్ నాయకులు....నర్సింగ్ నర్సింహా,నర్సింగ్ రవి,నర్సింగ్ నరేష్,పాములూరి నర్సింహా చారి, బోల్లేపల్లి రామయ్య,బత్తిని లింగయ్య, బత్తిని నర్సింహా,బొడ్డు కృష్ణయ్య,నర్సింగ్ నారాయణ, ఎలిజాల నాగయ్య,ఎలిజాల వెంకటయ్య,బసిపాక నవీన్, నర్సింగ్ బక్కయ్య,వివోలు ఉప్పరి మొగలయ్య ,పాతనబోయిన వెంకటేష్వార్లు .నర్సింగ్ జానయ్య, ఎర్రి పోతుల వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.




# వికారాబాద్ జిల్లా నూతన కలెక్టర్‌గా దీపక్ తివారి,

## ఐఏఎస్ పదవీ బాధ్యతలు స్వీకరణ

**నీల గిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

వికారాబాద్ జిల్లా నూతన జిల్లా కలెక్టర్‌గా దీపక్ తివారి,ఐఏఎస్ శనివారం సాయంత్రం 6.00 గంటలకు ఐడీఓసి కార్యాలయంలోని తన ఛాంబర్‌లో తొలి సంతకం చేసి అధికారికంగా పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాజేశ్వరి, ఎసి ఎల్ బి సుధీర్, ట్రైని కలెక్టర్ హార్స్ చౌదరి,నూతన కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్ఛా లు అందించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది హాజరై నూతన కలెక్టర్‌కు అభినందనలు తెలియజేశారు.

**అనంతరం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా అధికారుల పరిచయ కార్యక్రమం నిర్వహించబడింది.**

జిల్లా కలెక్టర్ దీపక్ తివారి , ఐఏఎస్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలో జిల్లా కలెక్టర్‌గా పని చేసే అవకాశం లభించడం తనకు సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతలు, లక్ష్యాల మేరకు అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పారదర్శకత, విద్యా, వైద్యం ప్రధాన లక్ష్యాలుగా పెట్టుకుని సమర్థవంతమైన పరిపాలన అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ వేగవంతమైన సేవలందించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తానని అన్నారు .జిల్లా అభివృద్ధి, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు, ప్రజలతో సత్సంబంధాలు నెలకొల్పడం వంటి అంశాల్లో సమగ్రంగా ముందుకు సాగాలని అన్ని శాఖల అధికారులకు సూచించారు. శాఖ ల వారీగా, మండలం వారీగా రివ్యూ చేస్తానని, మీరు చేపట్టే పనులు అభివృద్ధి ఫోటోలు, పూర్తి వివరాల తో నోట్ సమర్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో డి ఆర్ ఓ మంగీలాల్, ఆర్ డి ఓ వాసు చంద్ర, కాడ అభివృద్ధి అధికారి వెంకట్ రెడ్డి, డి ఆర్ డి ఎ శ్రీనివాస్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# చందంపేట జిల్లా పరిషత్ పాఠశాలలో సైన్స్ దినోత్సవం

**చందంపేట దేవరకొండ నీలగిరి వార్త**

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని చందంపేట జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో సైన్స్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ నల్ల మాద నారాయణరెడ్డి హాజరై ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగంలో భారత్ ఎంతో ఘనత సాధించిందని తెలిపారు. ఆ ఘనతనే నోబెల్ బహుమతి సాధించడం జరిగిందని పేర్కొన్నారు. అనంతరం పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభించి విద్యార్థులు తయారుచేసిన ఎక్స్పరిమెంట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి లకుమారపు మల్లయ్య, జెడ్ సి వనం శ్రీనివాసులు, ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహన్,మునిని అంజన్ ప్రధానోపాధ్యాయురాలు లీల రాణి, గోవిందు కొండయ్య, సీనియర్ ఉపాధ్యాయులు ఎం చంద్రశేఖర్ ,జోసెఫ్ చౌదరి, రామచంద్రు, విజయ ,ఎల్ మధు, డాక్టర్ వెంకట్, సంధ్యారాణి ,విద్యార్థిని విద్యార్థులు గ్రామ పెద్దలు పాల్గొని కార్యక్రమమును విజయవంతం చేసినారు.




# ఎస్ పి ఆర్ స్కూల్ ఆఫ్ ఎక్స్ లెన్సీ లో స్వపరిపాలన దినోత్సవం






- విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలి
- ఎస్ పీ ఆర్ స్కూల్ ఆఫ్ ఎక్స్ లెన్సీ ప్రిన్సిపల్ వాసా శ్రావణ్ కుమార్

**దేవరకొండ నీలగిరి వార్త**

విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవడం కోసం పాఠశాల స్థాయి నుండి అలవర్చుకోవాలని ఎస్పిఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ ప్రిన్సిపల్ వాసా శ్రావణ్ కుమార్ అన్నారు. దేవరకొండ పట్టణంలో స్థానిక ఎస్ పీ ఆర్ స్కూల్ ఆఫ్ ఎక్స్ లెన్సీలో శనివారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలోని ఐదవ తరగతి చెందిన విద్యార్థులు కే.ప్రత్యూష్ వైస్ ప్రిన్సిపల్ గా, ఎన్.హర్షవర్ధన్ కరస్పాండెంట్ గా ఎస్. మణిదీప్ రెడ్డి కలెక్టర్ గా, శుశివనకరని ప్రిన్సిపల్ గా ఎన్. లోహిత్ డిప్యూటీ డి ఈ ఓ గా పాఠశాలకు రావడం పలువురిని ఆకట్టుకుంది. అదేవిధంగా 9వ తరగతి చెందిన విద్యార్థులు పి.శుభశ్రీ పార్లమెంట్ సభ్యులుగా ఎం.శ్రీజ వైస్ ప్రిన్సిపాల్ గా ఆర్ వాసవి డిఈఓ గా జే.స్పందన ఎడ్యుకేషన్ మినిస్టర్ గా కలెక్టర్ గా హర్షిత హోమ్ మినిస్టర్ గా వీక్షిత ముఖ్యమంత్రిగా గాయత్రి ఎమ్మెల్యేగా ఐశ్వర్య గవర్నర్గా రిత్విక్ తేజ ప్రధానమంత్రిగా రేపాక పౌల్ ప్రిన్సిపాల్ గా లు సందర్శించి తరగతి గదులను పాఠశాలను పరిశీలిస్తూ తనిఖీలు చేయడం అందరిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ పాఠశాలలో జరిగిన స్వపరిపాలన దినోత్సవం ఈరోజు ప్రత్యేకంగా నిలిచిందని వారన్నారు. నాణ్యమైన విద్య సమగ్ర అభివృద్ధి సాంకేతిక నైపుణ్యాల ద్వారా తరగతి గది దేశ ప్రగతినీ కీర్తిని నిర్ణయిస్తుందన్నారు. అంతేకాకుండా ఈరోజు అలరించిన విద్యార్థులు రేపటి నాయకులు శాస్త్రవేత్తలుగా ఎదిగి అవసరమైన విజ్ఞానం నైతిక విలువలు విమర్శాత్మక ఆలోచనను ఇక్కడ నేర్చుకుంటారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి శాస్త్రవేత్తలలు,సైన్స్ ఫేయిర్లు

**నీలగిరివార్త /ఫిబ్రవరి 28/ మిర్యాలగూడ**

విద్యార్థుల్లో శాస్త్రసాంకేతికపరిశోధనల పట్ల చిన్ననాటి నుంచే ఆసక్తిని పెంచుతాయని ఎమ్మెల్యే లిబత్తుల లక్ష్మారెడ్డి అన్నారు.. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీ డౌహిల్ స్కూల్ మరియు క్రిష్ణ కాలనీ లోని శ్రీ చైతన్య స్కూల్ లలో నిర్వహించిన.. సైన్స్ ఫెయిర్ లో పాల్గొన్న ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ విద్యార్థులు రూపొందించిన నమూనాలను, పరిశోధనలను ప్రశంసించారు... ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రముఖ భారతీయ భౌతిక శాస్త్రవేత్త సర్‌సి.వి. రామన్ 1928 ఫిబ్రవరి 28న తన ప్రసిద్ధ పరిశోధన లి"రామన్ ఎఫెక్ట్" కనుగొన్నందుకు గుర్తుగా ఈ రోజును జాతీయ సైన్స్ దినోత్సవం గా ఎంచుకున్నారు.. మానవాళి అభివృద్ధికి సమస్యల పరిష్కారానికి విద్యార్థులు తమ పరిశోధనల ద్వారా పాటుపడాలని పిలుపునిచ్చారు... ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను ప్రోత్సహించిన ఉపాధ్యాయులను, స్కూల్స్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు... ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ , కాంగ్రెస్ నాయకులు దేశిది శేఖర్ రెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...



# చిల్లంచర్ల వరలక్ష్మి మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు. సిపిఐజాతీయకార్యవర్గ సభ్యురాలు పశ్యపద్మ

**మునగాల ప్రతినిధి నీలగిరి వార్త:, ఫిబ్రవరి 28**

మునగాల:తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు కామ్రేడ్ చిల్లంచర్ల రఘునాథం సతీమణి చిల్లంచర్ల వరలక్ష్మీ మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని, ముఖ్యంగా కమ్యూనిస్టు పార్టీ పోరాటాలకు ఆమె ఎల్లప్పుడూ భర్త అడుగుజాడల్లో నడుస్తూ స్ఫూర్తిదాయక పాత్ర పోషిస్తూ వెన్నుదన్నుగా నిలిచారని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ అన్నారు, శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందిన చిల్లంచర్ల వరలక్ష్మి అంతిమయాత్ర శనివారం మండల కేంద్రంలోని ఆమె నివాసం నుండి ప్రారంభం కాగా మొదటగా వరలక్ష్మి పార్ధివ దేహం పై పశ్య పద్మ పార్టీ జెండాను కప్పి నివాళులర్పించగా అనంతరం వివిధ రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం నిర్వహించిన అంతిమయాత్రలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ పాల్గొని మాట్లాడుతూ, కమ్యూనిస్టు పార్టీపై నిర్బంధాలు కొనసాగుతున్న రోజుల్లో ఉభయ కమ్యూనిస్టు పార్టీల నాయకులకు కార్యకర్తలకు ఆమె తన ఇంటిని భోజనశాలగా మార్చి అందరికీ ఆకలి తీర్చిందని, పార్టీ అవసరాల నిమిత్తం వచ్చిపోయే నాయకులకు కార్యకర్తలకు దారి ఖర్చులకు ఆర్థిక సహకారాన్ని అందిస్తూ నమ్మిన సిద్ధాంతం కోసం భర్త నడిచిన ఎర్రబాటలో నడుస్తూ పేద బడుగు బలహీన అట్టడుగు వర్గాలను తమతో సమానంగా చూస్తూ వారందరి క్షేమం కోసం రేయింబగుళ్లు నిద్రాహారాలు మాని ఉద్యమకాంక్షతో కమ్యూనిస్టు పార్టీకి సేవ చేసిందన్నారు, ఎర్రజెండా అన్న ప్రజా ఉద్యమాలు అన్న ఆమెకు ఎంతో మక్కువ అని, తమ కుటుంబ సభ్యుల్ని కూడా కమ్యూనిస్టు భావాజాలంతో పెంచి పోషించి తమ పార్టీ అవసరాల కోసం తమ కుమారులనుపార్టీ కార్యకర్తలుగా మార్చిన దిశాలి వరలక్ష్మిఅమ్మ అని ఆమె త్యాగాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు, చిల్లంచర్ల రఘునాథం వరలక్ష్మమ్మ దంపతుల ఆశయాల సాధన కోసం వారు నమ్మిన సిద్ధాంతం కోసం తమ పార్టీ నాయకత్వం కట్టుబడి పని చేస్తుందని అదే తాము ఆమెకు అందించే నిజమైన నివాళి అని అన్నారు,ఈకార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్ ,గన్నా చంద్రశేఖర్, జిల్లాకార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లావుల రాములు, ధ.్ నుంజయ్ునాయ్ుడ్ు, జిల్లాకార్యవర్గసభ్యులు బద్దం కృష్ణారెడ్డి, మేకల శ్రీనివాస్, కంబాల శ్రీను, నంద్యాల రామిరెడ్డి, దేవారం మల్లీశ్వరి, గుండు వెంకటేశ్వర్లు, సిపిఐ సీనియర్ నాయకులు బద్దం భద్రారెడ్డి, పైడిమరి వెంకట నారాయణ, కాంగ్రెస్ పార్టీనాయకులు గ్రంథాలయ కమిటీ చైర్మన్ వంగవీటి రామారావు, గరినే కోటేశ్వరరావు, కొప్పుల జైపాల్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు సుంకరి అజయ్ కుమార్, సత్తిబాబు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, సిపిఐ సీనియర్ నాయకులు మామిడి చిన్న రాములు, సిహెచ్ సీతారాం, వరలక్ష్మి కుటుంబ సభ్యులు ఠాగూర్ బాబు, కందిబండ సత్యనారాయణ, గిరిబాబు, మరియు ఆర్యవైశ్య ప్రముఖులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.వరలక్ష్మి అంతిమ యాత్ర మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా కొనసాగగా పార్టీ నాయకులు కార్యకర్తలు ఎర్రజెండాలు చేత పట్టుకొని ప్రదర్శనలో పాల్గొని ఆమెకు ఘనమైన నివాళులర్పించారు.







# ఎస్సీ సెల్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు అమరారపు శ్రీనివాస్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 28**

మునగాల:కోదాడ పట్టణంలోఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు అమరారపు శ్రీనివాస్‌ను ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మెరుగైన వైద్యం కోసం అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...



# మత సామరస్యానికి ప్రతీక గా నిలుస్తున్న ఇఫ్తార్ విందులు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట పట్టణంలోని పబ్లిక్ క్లబ్‌లో తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి నిర్వహించిన దావత్-ఎ-ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి , మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండి షఫీ ఉల్లా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య నాయకులు మాట్లాడుతూ ముస్లిం సోదరులకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసి ముస్లిం సోదరుల ఉపవాస దీక్షలు ఫలించాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అన్ని మతాలు సమాన గౌరవం ఉంటుందని మత సామరస్యం నెలకొంటుందని అన్నారు.అల్లా దీవెనలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు. భారతదేశం సెక్యులర్ దేశమని బిన్నత్వంలో ఏకత్వం గా ఉన్న దేశమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్, మరియు కాంగ్రెసు పార్టీ నాయకులు పాల్గొన్నారు.





# బకాయిల సాధన దీక్షను విజయవంతం చేయండి

**- రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు పానుగోటి కోటయ్య.....**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 28**

మునగాల:రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల కోసం మార్చి 2 నుండి 5 వరకు హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి చేపట్టే నిరాహార దీక్షను విజయవంతం చేయాలని రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు పానుగోటి కోటయ్య కోరారు. శనివారం కోదాడ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేక్ బాలేమియా,షేక్ హుస్సేన్, మణిరం, ఆర్ వెంకటేశ్వర్లు, సిరంగి నరసింహారావు, జయమ్మ, వరప్రసాదరావు, వేములకోటయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ తెలుగు కవుల సభల్లో కోదాడ కవి రవికుమార్ కు ప్రశంసలు

**- మాతృభాషపై రవికుమార్ కవితలు అద్భుతం..... పొట్లూరి హరికృష్ణ...**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 28**

మునగాల:అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో శనివారం ప్రపంచ తెలుగు కవుల మహాసభలు ఘనంగా జరిగాయి. ఈ కవి సమ్మేళనంలో కోదాడ ప్రాంతానికి చెందిన యువ కవి, ఎన్నారై రేడియో వ్యాఖ్యాత రవికుమార్ రాసిన కవిత ఉత్తమ కవితగా ఎంపికై పలువురి ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా పొట్లూరి హరికృష్ణ మాట్లాడుతూ నవ ధూర్జటి బిరుదాంకితుడైన రవికుమార్ మాతృభాషపై ఉన్న మక్కువతో సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో సాహిత్యాన్ని సృష్టిస్తున్నారని కొనియాడారు. తెలుగు భాషా వికాసానికి ఆయన చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.




# శ్రీ వెంకటేశ్వర టైలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా టైలర్స్ డే దినోత్సవ వేడుకలు

**- ప్రభుత్వం కుట్టు మిషన్ దర్జీలను ఆదుకోవాలి**

**మండలఅధ్యక్షులు నాగుల పరశురాములు**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 28**

మునగాల: మండలకేంద్రంలోని శనివారం టైలర్స్ డే దినోత్సవం సందర్భంగా ఘనంగా వేడుకలను నిర్వహించుకున్నారు, ఈ సందర్భంగా టైలర్స్ యూనియన్ మండల అధ్యక్షులు నాగుల పరుశురాములు మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలు ఎన్ని అమలు చేసిన మిషన్ కుట్టే దర్జీలకు ఎటువంటి పథకాలు అందడం లేదని, మిషన్ కుట్టే ప్రతి కార్మికుడికి, కుట్టుమిషన్లను ప్రభుత్వం నుండి ఉచితంగా దర్జీలకు అందించాలని, దర్జీలకు ప్రభుత్వం అండగాఉండాలని మునగాల మండల యూనియన్ దర్జీలు ప్రభుత్వాన్ని కోరారు, టైలర్స్ డే సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు,ఈకార్యక్రమంలో టైలర్స్ యూనియన్ మండల అధ్యక్షులునాగులపరుశురాములుమండల ఉపాధ్యక్షులు షేక్ జామియా, కార్యదర్శి నాగుల గోపయ్య, కోశాధికారి గడ్డం శ్రీను, కమిటీ సభ్యులు నాగుల శ్రీనివాస్, రుద్ర రామారావు, పసుపులేటి సత్యం, షేక్ సైదా, కొండ ఆంజనేయులు, రచ్చ ఉపేందర్, ఎంజి జాన్మియా, గోవర్ధన్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.




# శ్రీ చైతన్య స్టార్ కిడ్స్ స్కూల్లో సైన్స్ ఫెయిర్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి28**

మునగాల:కోదాడ పట్టణంలోని గణేష్ నగర్ లో గల శ్రీ చైతన్య స్టార్ కిడ్స్ స్కూల్ లో శనివారం సైన్స్ ఫెయిర్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీఎన్జీవో ప్రెసిడెంట్ భూపాల్ రెడ్డి, అసోసియేషన్ ప్రెసిడెంట్ నాగేందర్ ఈజీఎం మురళీకృష్ణ పాల్గొన్నారు,వారుమాట్లాడుతూ విద్యార్థి దశ నుండే సైన్స్ పై అవగాహన కలిగి ఉండాలని వారు అన్నారు.జీవులు ఎలా చలిని తట్టుకుంటాయో తెలుసుకోవడమే సైన్స్ అని వారు వివరించారు. విద్యార్థులు చేసిన నమూనాలు పరిశీలించి బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ దండ వెంకటేశ్వర్లు ప్రిన్సిపాల్ వీరారెడ్డి,గోపాలకృష్ణ, ప్రవీణ్, డీన్ పాఠశాల,ఉపాధ్యాయ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




# నకిలీ ఫోన్ పే యాప్ తో మోసాలు చేస్తున్న ముఠా అరెస్ట్

**నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్..**

.సెల్ఫ్ డ్రైవింగ్ అద్దె కార్లలో దర్జాగా వచ్చి గరిడేపల్లి , మేళ్లచెర్వు, మట్టంపల్లి, మిర్యాలగూడ, త్రిపురారం లలో షాపుల యజమానులను మోసం చేసిన కేటుగాళు ్ళనిందితుల నుంచి హోండా కారు, లక్ష ఇరవై ఆరువేల క్యాషు ,రెండు సెల్ ఫోన్లు సీజ్ చేసిన పోలీసులు అదిక పర్సంటేజ్ ఆశ చూపి నకిలీ ఫోన్ ఫే , గూగుల్ ఫే యాప్ ల ద్వారా మోసాలకు పాల్పడే కేటుగాళ్లతో జాగ్రత్తగా ఉండాలని సి ఐ చరమంద రాజు తెలిపారు .ఏపీ లోని ఎన్టీఆర్ కృష్ణా జిల్లా జగ్గయ్యపేట మండలం తొర్రకుంటపాలెం కాలనీకి చెందిన ముత్యాల గోపీ కల్యాణ్, సిద్దాపురం కార్తీక్ ల ను రిమాండ్ కు తరలించిన పోలీసులు ...




# ఘనంగా సీతారామచంద్ర స్వామి వారి మాస కళ్యాణం


**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ లో గల శ్రీవేదాంత భజన మందిరంలో శనివారం నాడు సీతారామచంద్ర స్వామి వారికి ప్రత్యేక పంచామృత అభిషేకంతో పాటు మాస కళ్యాణంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మందిర అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వర రావు, మందిర ప్రధాన అర్చకులు ధరూరి సింగరాచార్యులు మాట్లాడుతూ పునర్వసు నక్షత్రం సందర్భంగా ప్రతి నెల స్వామి వారి ఉత్సవమూర్తులకు ప్రత్యేక అభిషేకంతో పాటు కళ్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కళ్యాణం అనంతరం భక్తులందరికీ అన్న ప్రసాదం అందించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ధరూరి రాఘవాచార్యులు, మందిర కార్యదర్శి నకిరికంటి రాజశేఖర్, కోశాధికారి సోమా అశోక్, ఈగ వెంకటేశ్వర్లు, సోమా సుమన్, షీలా శంకర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# సైనిక పాఠశాల ప్రవేశ పరీక్షలో సాయి రిత్విక్ ప్రతిభ

**దేవరకొండ నీలగిరి వార్త**



ఇటీవల వెలువడిన ఆల్ ఇండియా సైనిక స్కూల్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (ఐస్సీ ) ఫలితాల్లో నరమోని సాయి రిత్విక్ అద్భుతమైన మార్కులతో అర్హత సాధించి అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. వివరాల్లోకి వెళ్తే తెలంగాణ రాష్ట్రానికి చెందిన సాయి రిత్విక్, కోరుకొండ (ఆంధ్రప్రదేశ్) సైనిక పాఠశాలలో ప్రవేశం కోసం నిర్వహించిన రాత పరీక్షలో తన సత్తా చాటారు. మొత్తం 300 మార్కులకు గాను 244 మార్కులు సాధించి ఉత్తమ ఫలితాన్ని నమోదు చేశారు.సాయి రిత్విక్ సాధించిన ఈ విజయం పట్ల తండ్రి నరమోని జంగయ్య, తల్లి గీత, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చిన్న వయసులోనే క్రమశిక్షణతో కూడిన సైనిక విద్య వైపు అడుగులు వేస్తున్న రిత్విక్‌ను పలువురు ప్రముఖులు, గ్రామస్తులు అభినందించారు. నరమోని సాయి రిత్విక్ దేవరకొండలోని ప్రజ్ఞా ఇన్స్టిట్యూట్లో శిక్షణ పొందారు. క్రమశిక్షణతో కూడిన విద్యా నిరంతర కృషితోనే ఈ విజయం సాధ్యమైందని నిర్వాహకులు తెలిపారు .ఈ సందర్భంగా ఇన్స్టిట్యూట్ నిర్వాహకులు కుకూడాల కవిత రిత్విక్ నువ్వు ప్రత్యేకంగా అభినందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# రవీంద్ర భారతి హై స్కూల్ లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**దేవరకొండ నీలగిరి వార్త**

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని రవీంద్ర భారతి హై స్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు తయారు చేసిన సైన్స్ పరికరాలు అబ్బురపరిచాయి. ఒకరికి మించి మరొకరు అద్భుతంగా తయారుచేసుకొని వచ్చి దాని పనితీరును వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రవీంద్ర భారతి హై స్కూల్ కరస్పాండెంట్ లెంకల లక్ష్మి హాజరై విద్యార్థుల యొక్క ప్రతిభను, ప్రదర్శనను, నైపుణ్యాన్ని పరీక్షించి ప్రోత్సహించి అభినందించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి భావి భారత శాస్త్రవేత్తలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె . వెంకటరెడ్డి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# దేవాదాయశాఖలో ప్రతి సోమవారం ధర్మవాణి

**హైదరాబాద్,ఫిబ్రవరి28 నీలగిరివార్త:**

ఎండోమెంట్స్ కమిషనర్ శ్రీ హనుమంతరావు ఆదేశాల మేరకు తెలంగాణ దేవాదాయ ధర్మాదాయ శాఖలోని సమస్యల పరిష్కారార్థం ప్రత్యేక కార్యక్రమమైన 'ధర్మవాణి' కి శ్రీకారం చుట్టారు. శాఖలోని ఎవరైనా తమ సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి డైరెక్టర్ కార్యాలయంలో. ఉద్యోగులు, అర్చకులు లేదా ఇతరులు ఎవరైనా సరే డైరెక్టర్ గారిని కలవవచ్చని తెలిపారు. ఈ 'ధర్మవాణి' కార్యక్రమంలొ ధర్మబద్ధమైన సమస్యలను తక్షణమే లేదా గరిష్టంగా వారం రోజులలో పరిష్కరిస్తామని తెలిపారు. శాఖ ప్రధాన కార్యాలయం, డీసీ, ఏసీ, ఈఓ కార్యాలయాల్లో చేయాల్సి ఉండి చేయని పనులు లేదా పెండింగ్‌లో ఉన్న సమస్యలను కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దరఖాస్తు పరిష్కారమైన తర్వాత సంబంధిత వ్యక్తులకు కార్యాలయం నుండి సమాచారం అందజేస్తామని డైరెక్టర్ హనుమంతరావు తెలిపారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# ఘనంగా టైలర్స్ డే వేడుకలు

నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రంలో శనివారం టైలర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. నవభారత్ టైలరింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం మండలాధ్యక్షుడు వెగ్గకం విశ్వానాథం మాట్లాడారు... రెడ్మెడీ రంగం తో గ్రామీణ ప్రాంతాలలో ఉన్న టైలర్స్ వృత్తి పూర్తిగా దెబ్బతిందని పేర్కొన్నారు. టైలర్స్ కు ప్రత్యేక రాయితీలు అందించాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల ను మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు దుహేశ్వర అప్పారావు, తుమ్మా వెంకట్రావ్, యాకోజ్, వాసు. హరి, విశ్వేషరరావు, సుబ్బారావు, సత్యానారాయణ, ఎల్లేష్, గౌస్, శ్రీను, రమేష్, ఖాసిం, రఫీ, జనార్ధన్. మల్పూర్ తదితరులు పాల్గొన్నారు....




# ప్రజల దాహార్తి తీర్చేందుకు సొంత నిధులతో వాటర్ ప్లాంట్

నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం ప్రజల దాహార్తి ని తీర్చేందుకు సొంత నిధులతో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తున్నట్లు అమ్మగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ పొట్ట లక్ష్మి చంద్రశేఖర్ పేర్కొన్నారు. మండలం లోని అమ్మగూడెం పంచాయతీ లో మాజీ సర్పంచ్ పొట్ట రామారావు జ్ఞాపకార్థం రూ.3 లక్షలతో వెంకటేశ్వర గార్డెన్ ఎండీ పొట్ట చంద్రశేఖర్ తన అన్న పేరుతో సొంతంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను సర్పంచ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు... ప్రజల దాహార్తిని తీర్చేందుకు తమ కుటుంబం సొంత నిధులతో వాటర్ ప్లాంట్ ద్వారా మంచినీటిని/అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వేణు. వార్డు సభ్యులు భవాని, కళ్యాణి, కె.వెంకటేశ్వర్లు, నరసయ్య, చంద్రశేఖర్.. ఆదపాల రవీందర్, రామారావు నాగేశ్వరరావు కేసత్యం. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# అపరమేధావి డా. గుగ్గిళ్ళ దివ్యమూర్తికి బౌద్ధ స్తూపంలో బౌద్ధ బిక్షువు బుద్ధభూమి చేతుల మీదుగా శాలువాతో ఘనంగా సన్మానం

నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన అపరమేధావి డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తికి నేలకొండపల్లి లో ముజ్జుగూడెం రోడ్డులో గల బౌద్ధ స్తూపంలో బీహార్ రాష్ట్రం బుద్ధగయకు చెందిన బౌద్ధ బిక్షువు బుద్ధభూమి చేతుల మీదుగా శాలువాతో ఘనంగా సన్మానం జరిగింది. బుద్ధుడు యొక్క చరిత్ర, బౌద్ధ స్తూపం యొక్క చరిత్ర దివ్య మూర్తి అనర్గళంగా చెప్పడాన్ని చూసి ఈ సన్మానం చేస్తున్నట్లు బౌద్ధ భిక్షువు బుద్ధ భూమి తెలియజేశారు. దివ్యమూర్తి లాంటి వ్యక్తులు సమాజానికి అవసరమని బౌద్ధ బిక్షువు తెలియజేశారు. ఈ సన్మానం జరగడం తనకు సంతోషంగా ఉందని డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తి తెలియజేశారు. ఇప్పటివరకు తనకు 121 వేదికల మీద సన్మానం జరిగిందని దివ్యమూర్తి తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఉత్తమ సామాజిక సేవా జాతీయ అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు, రిహాబిలేషన్ ఆఫ్ బుద్ధ సొసైటీ వ్యవస్థాపకులు కట్టుకోల వెంకటేశ్వర్లు, వడ్లమూడి శ్రీనివాసరావు, పగిడి కత్తుల శ్రీనివాసరావు, బద్రి, రాకేష్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



# శారద పీఠం భూములు కొనసాగింపు

## జలమండలికి కేటాయింపులు రద్దు

## అధికారులపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం

హైదరాబాద్,ఫిబ్రవరి28 నీలగిరి వార్త

కోకాపేటలో శారదా పీఠానికి కేటాయించిన భూమిని పీఠానికే కొనసాగించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. పీఠం భూములు జల మండలికి కేటాయించిన నేపథ్యంలో అక్కడ సాగుతున్న నిర్మాణ పనుల విషయాలను పీఠం ప్రతినిధులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ అంశంపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులతో శనివారం సాయంత్రం సమావేశమయ్యారు. కోకాపేట భూముల్లో పీఠం ఆధ్వర్యంలో వివిధ నిర్మాణాల తాజా స్థితిని ముఖ్యమంత్రి తెలుసుకున్నారు. పీఠం భూములను జలమండలికి కేటాయించే సమయంలో నిర్మాణాల స్థితిని తెలియజేయకపోవడంపై ముఖ్యమంత్రి మండిపడ్డారు. జల మండలికి కేటాయింపులు రద్దు చేసి పీఠానికే ఆ భూములు కొనసాగించాలని ఆదేశించారు. మంత్రి శ్రీధర్‌బాబును ఇతర పరిస్థితులను వివరించాల పీఠం ప్రతినిధులకు సూచించారు.

# పిచ్చి కుక్క స్వైరవిహారం..!

- 8 మంది పై దాడి చేయటంతో తీవ్ర గాయాలు జనం పైకి దూసుకరావటంతో భయంతో పరుగులు..

నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం...

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం లో ఓ పిచ్చి కుక్క శనివారం సైర్వ విహారం చేసి... ఎనిమిది మందిని గాయపరిచింది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.నేలకొండపల్లి మండలం లోని ముజ్జగూడెం గ్రామం లో శనివారం పిచ్చి కుక్క సైర్వ విహారం చేయటంతో ప్రజలు పరుగులు తీశారు. గ్రామంలో రహదారి వెంటు ఉన్న బి.వెంకటేస్వర్లు,అక్బర్ (16), బద్రయ్య (65), అక్షయకుమార్ (19), జాహిద్ (9), ఎస్.కె.రిహన్(12), వీరయ్య (1) ఆపై దాడి చేసి నికర ణారహితంగా గాయపరిచింది. రోడ్ల వెంట వెళ్లే వారి పై పిచ్చి కుక్క దాడి చేసేందుకు దూసుకొస్తుండటంతో ప్రజలు పరుగులు తీశారు. గ్రామస్తులు వెంటపడటంతో ఆచార్లగూడెం వైపు పరుగులు తీసింది. అదే సమయంలో ఆచార్లగూడెం కు చెందిన యాదయ్య (45) వాకింగ్ కు వస్తుండటంతో వెంటపడి తీవ్రంగా గాయపరిచింది. స్థానిక యువత పిచ్చి కుక్క వెంట పడి హతమార్చటంతో ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. బాధితులను స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో చేర్పించి వైద్యం అందిస్తున్నారు. కాగా వీరయ్య అనే వ్యక్తి కి తీవ్ర గాయాలు కావటంతో ప్రథమ చికిత్స చేయించి ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు.విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను అప్రమతం చేశారు. వెంటనే జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్.రామారావు, జిల్లా ఆసుపత్రుల సమన్వ అధికారి డాక్టర్.కె.రాజశేఖర్, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, డివిజనల్ పంచాయతీ అధికారి విజయలక్ష్మిలు బాధితులను పరామర్శించారు. వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. అవసరమైన



ఇంజక్షన్లు. మందులను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అనంతరం ముజ్జుగూడెం గ్రామాన్ని సందర్శించి వివరాలు సేకరించారు. కుక్కల నివారణ కు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వీధి కుక్కలను పట్టించి దూర ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు అప్రమతంగా ఉండాలని అదేశించాడు. వంచాయతీ సర్పంచ్ కు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యం.యర్రయ్య, వైద్యాధికారి డాక్టర్. మంగళ, ఆయా పంచాయతీ సర్పంచ్ లు శీలం వెంకటలక్ష్మి, కొలికపొంగు ఉప్పలమ్మ, బొడ్డు వసంత, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.....

# వికారాబాద్ లో జరుగుతున్న కాంగ్రెస్ అధ్యక్షుల ట్రైనింగ్ లో భాగంగా

- ఆదివారం కూలీగా విధులు నిర్వహించిన.
- వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ అయుబ్ .

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

శనివారం రోజు తెలంగాణ లోని వికారాబాద్ జిల్లా లోని మధనపల్లి గ్రామం నందు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ డిసిసి ప్రెసిడెంట్ ట్రైనింగ్ సందర్భంగా ఈరోజు ఒక గ్రామంలో మంద్రే గా కూలీలతో కలిసి పనిచేయడం జరిగింది, వారితో కలిసి పని చేసినప్పుడు వారి పడేటటువంటి కష్టాలను వారు పడుతున్న అవస్థలు. అదేవిధంగా వారి సమస్యలు క్షుణ్ణంగా పరిశీలించిడం జరిగింది ముఖ్యంగా పని చేసే కూలీలకు కనీసం త్రాగు నీళ్లు లేక విలవిల లాడి పోతున్నారు, చిన్నపిల్లలు తల్లులు పిల్లల్ని తెచ్చుకొని ఎండలో కూర్చోబెట్టి పనులు చేసుకుంటున్నారు, కనీసం వారికి టెంట్ లేక చిన్న బిడ్డలకు పాలు ఇవ్వడానికి కూడా ఇబ్బంది పడుతున్నారు. వారికి. దెబ్బలు తాకితే ప్రథమ శికిత్స కిట్లు కూడా లేవు. పనికి సరిపడా పనిముట్లు కూడా ఇవ్వడం లేదని వాపోతున్నారు, రోజుకు రెండుసార్లు సంతకాలు పెట్టాలని చట్టలు మార్పులు తీసుకొచ్చారు అయితే దాని ద్వారా పేదలమైన మేము ఇబ్బందులకు గురి అవుతున్నామని వాపోయారు. ఇప్పుడు గ్రామ పంచాయితీ లో ఉపాధి హామీ పనులు పై తీర్మానం చేసుకునే వాళ్ళం. కానీ రానున్న రోజుల్లో కాంట్రాక్టర్ నిర్ణయం మేరకు పని చేయాలి. ఇప్పుడు అవకాశాలు తీసివేశారని రోదన చెందుతున్నారు, ముందు మాకు ప్రతివారం కూలిపడేదని, ఇప్పుడు కూలీలు నాలుగు వారాలు ఐదు వారాలు పడకుండా పోతున్నాయని మేము ఏం తినాలో తెలియక అల్లాడుతున్నామని బాధపడుతున్నారు, మేము పనికి వచ్చి ఇంటికి పోయే లోపల ఒంటి గంట అవుతుందని ఆకలితో సతమతమవు తున్నామని కనికరం లేకుండా మా దగ్గర పని చేపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చెందారు, వీటన్నిటిని గమనించిన డీ.సీ.సీ.అధ్యక్షులు మైన మేము రానున్న రోజుల్లో పనికి ఆహారం కూలీలకు. అండగా ఉండాలి. వారి హక్కుల కై మీ పక్షాన కాంగ్రెస్ పార్టీ నిలబడుతుందని మీకు ఏ సమస్య అయినా మేము పోరాటం చేస్తామని మీకు వెన్నుదండగా ఉంటామని నిర్ణయం తీసుకున్నాం. కార్యక్రమలో~ూ ×



జ జ కార్యదర్శి మీనాక్షి. సచిన్ రావు. సచిన్ సవంత్. పలాక్ వర్మ సంతోష్ రెండు రాష్ట్ర లా అధ్యక్షులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం పట్ల అప్రమతంగా ఉండాలి

- మాజీ సర్పంచ్ల పెండింగ్ బిల్లులను ఇవ్వాల్సిందే వీధి కుక్కల పట్ల తగిన చర్యలు తీసుకోవాలి...
- జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు....

నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం లో పారిశుద్ధ్యం పట్ల అధికారులు అప్ర మతంగా ఉండాలని జిల్లా పంచాయతీ. అధికారి రాంబాబు సూచించారు. మండల పరిషత్ కార్యాలయం లో శనివారం పంచాయతీ కార్యదర్శులతో జూమ్ మీటింగ్ ను నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాకారు.. పారిపద్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు సీజనల్ వ్యాధులు రాకుండా. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులలో మాజీ సర్పంచ్ లు చేసిన పనులకు సంబంధించిన బిల్లులను నిబంధనల మేరకు ఇన్నాల్సిందేనని పేర్కొన్నారు. వ్యక్తిగత, ఇతరత్రా కారణాలతో బిల్లులు ఇవ్వడార్లక్ష్యలు చేస్తే కాల రమైన చర్యలు నిబంధనల మేరకు ఇవ్వాల్సిందేనని పేర్కొన్నారు. వ్యక్తిగత, ఇతరత్రా కారణాలతో బిల్లులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తే శాఖ పరమైన చర్యలు ఉంటాయని అన్నారు. ఇటీవల జరిగిన సర్పంచ్ల శిక్షణ తరగతులలో వాటికి సంబంధించిన వివరాలను తెలియజేశామని అన్నారు. నిబంధనల మేరకు పెండింగ్ బిల్లులు ఇవ్వాలని ఆయా ఎంపీడీవో లకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. మార్చి




నాటికి నూరు శాతం పన్నులు వసూలు చేయాలని కార్యదర్శులను ఆదేశించారు. వీధి కుక్కల పట్ల కార్యదర్శులు అప్రమతంగా ఉండాలన్నారు. వారంలో జిల్లా వ్యాప్తంగా వీధి కుక్కలను పట్టించి సూదూర ప్రాంతాల లో వదిలేయాలని సూచించారు. తాగునీటి ఇబ్బందులు రాకుండా ముందస్తుగా యాక్షన్‌ప్లాన్ చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో ఖమ్మం డివిజనల్ పంచాయతీ అధికారి విజయలక్ష్మి, నేలకొండపల్లి ఎంపీడీఓ,. యం.యర్రయ్య లు ఉన్నారు.

# కరీమాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

కరీమాబాద్ స్థానిక కరీమాబాద్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శన (సైన్స్ ఫెయిర్ ) అత్యంత ఉత్సాహభరితంగా సాగింది. ఈ ప్రదర్శనను 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్లి రవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు ఆర్ మాధవి గ ఆఫ్ చైర్మన్ పద్మ ప్రారంభించారు. ఆకట్టుకున్నవైజ్ఞానిక నమూనాలు విద్యార్థులు తమలోని సృజ నాత్మకతకు పదును పెట్టి ప్రదర్శించిన ఎగ్జిబిట్స్ సందర్శకులను మంత్రముగ్ధులను చేశాయి. ముఖ్యంగా జీవశాస్త్ర విభాగం మేక గుండె సహాయంతో మానవ హృదయ పనితీరును వివరించిన తీరు అందరినీ ఆశ్చర్యపరిచింది.భౌతిక శాస్త్ర విభాగం: చంద్రయాన్-2 నమూనా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.డిఎన్ఏ నమూనా జెనెటిక్స్‌పై విద్యార్థులు రూపొందించిన డిఎన్ఏ మాడ్యూల్ అత్యంత స్పష్టంగా, విజ్ఞానదాయకంగా ఉంది.ముఖ్య అతిథి గా పాల్గొని.ఈ సందర్భంగా కార్పొరేటర్ మరుపల్లి రవి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి ఇలాంటి ప్రదర్శనలు ఒక చక్కని వేదికని కొనియాడారు. విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాలపై పట్టు సాధించి, భవిష్యత్తులో మానవాళికి ఉపయోగపడే సరికొత్త ఆవిష్కరణలు చేయాలని ఆకాంక్షించారు. విద్యార్థులను ప్రోత్సహించిన ఉపాధ్యాయ బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఉపాధ్యాయుల కృషి: పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్ మాధవి మాట్లాడుతూ, విద్యార్థుల విషయ పరిజ్ఞానాన్ని మెరుగుపరచడంలో



ఉపాధ్యాయులు తీసుకున్న శ్రద్ధను అభినందించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు రాజ్‌కుమార్, శ్రీవాణి, కొంగ శ్రీనివాస్, దేవులపల్లి విశ్వప్రసాద్ నరసయ్య లు కీలక పాత్ర పోషించగా,ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్.ఎం. జయప్రకాష్ ఉపాధ్యాయులు బండారి గంగాధర్ తిలక్, రమేష్,అశోక్, రాజమౌళి, ప్రగత్ కుమార్, అనూష, ఎండి గౌస్, మురళీకృష్ణ, దేవేందర్ రెడ్డి, రవీందర్, కరంచంద్, అనిల్, కృష్ణ, మమత, శైలజ, భార్గవి, కరుణ, పావని, రాణి తదితరులు పాల్గొని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎర్రగుంటలో ఘనంగా జరిగిన జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

- సి.వి. రామన్‌ను ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలి: మాజీ జిల్లా సైన్స్ అధికారి చలపతి రాజు

**అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 28, నిలగిరి వార్త:-**

ఎర్రగుంట: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సైన్స్ సంబరాలు అత్యంత ఉత్సాహంగా జరిగాయి,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ జిల్లా సైన్స్ అధికారి చలపతి రాజు మాట్లాడుతూ, నోబెల్ విజేత సర్ సి.వి. రామన్‌ను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు,

**కార్యక్రమ విశేషాలు:**

పర్యవేక్షణ: వసంత మరియు ప్రసాద్‌లతో పాటు ఎన్.జి.సి కో-ఆర్డినేటర్ ఎం. పద్మ ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించబడ్డాయి,

**ముఖ్య అతిథులు:**

మండల విద్యాశాఖాధికారియం ఉండేటి ఆనంద కుమార్ మరియు ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు సునంద రెడ్డి పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు,పోటీలు: ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం,




వక్తృత్వ, క్విజ్, పోటీలను నిర్వహించారు, విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు, ఈ కార్యక్రమం లో సైన్స్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం రాజ్యలక్ష్మి, బాబు రావు, బాలు, సుశీల, మోతీలాల్, మీరా సాహెబ్, శ్రీనివాస్,విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు....

# అరవింద పబ్లిక్ స్కూల్ లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలో గల అరవింద పబ్లిక్ స్కూల్ లో సైన్స్ ఉపాధ్యాయురాలు ఎం రమ్య ఆధ్వర్యంలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల కరస్పాండెంట్ పంచకం నర్సయ్య సైన్స్ ఎగ్జిబిట్స్ ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ నర్సయ్య మాట్లాడుతూ జాతీయ సైన్స్ దినోత్సవం మన దేశ శాస్త్రవేత్తల ప్రతిభను స్మరించుకునే ఒక గొప్ప రోజు అని, శాస్త్రం మన జీవన విధానాన్ని మెరుగుపరచే శక్తి అని అన్నారు. భారత శాస్త్రవేత్త సివి రామన్ 1928లో రామన్ ప్రభావం (రామన్ ఎఫెక్ట్) ను కనుగొన్నారు. ఈ గొప్ప ఆవిష్కరణకు ఆయనకు 1930 లో భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి లభించింది. విద్యార్థుల్లో శాస్త్రం పై ఆసక్తి పెంపొందించడం, శాస్త్రవేత్తల కృషిని గుర్తించడం, శాస్త్ర సాంకేతిక రంగంలో అవగాహన పెంచడం, సమాజంలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం కోసం పాఠశాలలో సైన్స్ ప్రదర్శనలు నిర్వహించడం జరిగిందని అన్నారు. చక్కటి ఎగ్జిబిట్స్ తయారు చేసిన విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులు వరుస క్రమంలో వచ్చి ఎగ్జిబిట్స్ ను తిలకించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాళ్లు కె అశ్విని, ఎ నర్మద, కె దివ్యశ్రీ, అఫ్రీన్, ఎ సుష్మిత, కె గౌతమి, జి లీనా శ్రీ, జి బాల ప్రభ, పి స్రవంతి, పి సుప్రియ, కె కస్తూరి, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# గంజాయి మత్తును నుండి యువతను కాపాడుకుందాం

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్.
- వరంగల్ కమిషనరేట్ పోలీస్ అధికారుల నేర సమీక్షా సమావేశంలో
- గంజాయి రహిత నగరంగా మారుద్దాం.
- గంజాయిను విక్రయించే కీలక వ్యక్తులను పట్టుకొండి.
- అక్రమ ఇసుక రవాణాకు పాల్పడేవారిపై కఠినంగా వ్యవహరించండి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

దేశ భవిష్యత్తుయిన యువత గంజాయి మత్తు బానిసలు కాకుండా గంజాయి విక్రయించే మూలాలపై దృష్టి పెట్టాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల నేర సమీక్షా సమావేశాన్ని శనివారం కాకతీయ మెడికల్ కళాశాలో ఏర్పాటు చేసారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో ముందుగా పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులు, వారెంట్లు, అధికారులు, సిబ్బంది పనితీరుపై వరంగల్ పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ నేరాల నియంత్రణకై తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేస్తూ కమిషనరేట్ పరిధిలో పేకాటరాయుళ్ళపై కఠినంగా వ్యవహరించాలని, ప్రధానంగా శివారు ప్రాంతాల్లో స్థానిక పోలీసులు నిరంతరం నిఘా పెట్టాలని,చోరీలకు పాల్పడే వారిపై హిస్టరీ షీట్లను తెరవాలని, అధికంగా




చోరీలు జరిగే ప్రాంతాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని, అదే విధంగా యం.జి.యం, రైల్వే స్టేషన్ల ప్రాంతాల్లో సైతం సిసి కెమెరాలను ఏర్పాటు చేసేందుకు సంబంధిత అధికారులు, కృషి చేయాలని, స్టేషన్ అధికారులు తమ పరిధిలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను ఎప్పటికప్పుడు జియో ట్యాగింగ్‌కు అనుసంధానం చేయాలని, గంజాయి వినియోగదారున్ని పట్టుకోవడంతో మన బాధ్యత అయిపోతుందని అనుకొంకుండా గంజాయిని విక్రయించే వారి గుర్తించి అరెస్టు చేయాలని, ఇందుకోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని, అక్రమ ఇసుక రవాణాపై స్టేషన్ అధికారులు కఠినంగా వ్యవహరించాలని, ఎవరైన ఆలసత్వం వహిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని, అలాగే రేషన్ బియ్యం అక్రమ రవాణాపై అధికారులు దృష్టి పెట్టాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో డిసిపిలు అంకిత్ కుమార్,రాజమహేంద్ర నాయక్,కవిత, శుభంనాగ్‌తో పాటు అదనపు డిసిపిలు, ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, అర్.ఐలు ఎస్.ఐలు పాల్గోన్నారు.

# ఆర్ట్స్ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**




ఆర్ట్స్ కళాశాలలో లో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం శాస్త్రీయ ఆలోచన, పరిశోధనా దృక్పథం, విద్యార్థుల్లో విజ్ఞాన చైతన్యాన్ని పెంపొందించే లక్ష్యంతో సాగింది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సంకర జ్యోతి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. విజ్ఞానం సమాజ ప్రగతికి పునాది అని, శాస్త్రీయ దృక్పథం ప్రతి విద్యార్థి ఆలోచనా విధానంలో స్థిరపడాలని ఆమె సూచించారు. 1928లో భారత భౌతిక శాస్త్రవేత్త రామన్ ప్రభావాన్ని ప్రకటించిన రోజును స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. శాస్త్రం కేవలం పాఠ్యాంశంగా కాక, జీవన విధానంగా మారాలని ఆమె ఆకాంక్ష వ్యక్తం చేశారు.వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్ మాట్లాడుతూ విద్యార్థులు పరిశోధనాత్మక దృక్పథంతో ముందుకు సాగితేనే దేశాభివృద్ధికి తోడ్పడగలరని తెలిపారు. డాక్టర్ అంజన్న రావు శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారతదేశం సాధించిన పురోగతిని వివరించారు. డాక్టర్ ఆశీర్వాదం శాస్త్రీయ ప్రయోగాలు, ఆవిష్కరణలు యువతలో సృజనాత్మకతను పెంపొందిస్తాయని చెప్పారు. కార్యక్రమాలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గోవిందరాజుల స్వామి గుట్ట ప్రాంగణంలోని

- శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధి పనులకు కొరకు.
- 50 లక్షల విడుదల చేసిన దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

దేవాదాయశాఖ మంత్రి ఓరుగల్లు ఆడబిడ్డ, కొండ సురేఖ అభయాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి 50 లక్షల దేవాదాయ శాఖ నిధులను విడుదల చేసిన విషయము మీ అందరికీ విదితమే. మన ఆడబిడ్డ దేవాదాయ శాఖ మంత్రిగా ఉండడం, గోవిందరాజస్వామి దేవస్థానం అభివృద్ధిని చేయాలని మంత్రి దృష్టిలో ఉండడం, ఎంతో సంతోషకరమైన విషయం అని శనివారం మన దేవాలయ కార్య నిర్వహణ అధికారి అద్దంకి నాగేశ్వరరావు అన్నారు. దేవాదాయ శాఖ స్థపతి శివ , పాలకమండలి చైర్మన్ మరిపల్లి సంజీవరావు , స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ పర్యవేక్షణలో ఆలయ నిర్మాణ పనులు ఈరోజు ప్రారంభమైనవి. ఆలయ కార్య నిర్వహణ అధికారి అద్దంకి నాగేశ్వరరావు ఇతర అభివృద్ధి పనులపై స్తపతి శివ తో చర్చించడం జరిగినది, రాబోవు కాలంలో నిర్మించబోయే యజ్ఞశాల ప్రదేశం కూడా స్థపతి వాస్తు



ప్రకారము నిర్ణయించడం జరిగినది, రాజ గోపుర నిర్మాణ విషయంపై కూడా, పై అధికారుల దృష్టికి తీసుకుని వెళ్తారని ఈవో తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో దేవాలయ క్లర్క్ గోపు శ్రీనివాస్ ఆలయ ప్రధాన అర్చకులు వరయోగుల క్రాంతి స్వామి , స్థానాచార్యులు వరయోగుల వేణుమాధవ స్వామి వారు, ముఖ్య అర్చకులు వరయోగుల అరుణ్ స్వామి , అర్చకులు జగన్నాథం వేణు స్వామి , వరయోగుల కృష్ణమూర్తి స్వామి , సేవాదళ్ ఉపాధ్యక్షులు సాయి తేజ పటేల్ పాల్గొనడం జరిగినది.

# శ్రీ బాల నగర వెంకటేశ్వర స్వామి దేవాలయంలో

- బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీ మహాలక్ష్మి హోమం, శ్రీ ఆండాళ్ అమ్మవారి సారె, దివ్య రథోత్సవం శేష వస్త్రాల పంపిణీ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

శ్రీ బాలా నగర వెంకటేశ్వర స్వామి దేవాలయం లో బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ రోజు ఉదయం 6-00 గంటలకు సుప్రభాత సేవ 8-30 గంటలకు శ్రీ మహాలక్ష్మి హోమం 10-00 సదస్యం 11-00 గంటలకు శ్రీ ఆండాళ్ అమ్మవారికి సారె 1-00 గంటకు తీర్థ, ప్రసాద గోష్ఠి అన్న ప్రసాద వితరణ సాయంత్రం 4-30 నుంచి శ్రీ వారి ఉత్సవ సేవా సమితి సభ్యులకు వేద ఆశీర్వచనం శేష వస్త్రాల పంపిణీ 6-00 గంటలకు స్వామి వారి దివ్య రథోత్సవం సన్నాయి,ఇస్కాన్ వారిచే భజనలు ,కేరళ వాయిద్యాలు , చెక్క భజనలు, కోలాటాలచే ఈ రథోత్సవం లో భక్తులు సేవా సమితుల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని ఆలయ ఈ ఓ ఏలపాటి రత్నాకర్ రెడ్డి , చైర్మన్ పరాశరం శ్రీనివాసా చార్యులు తెలిపారు.





# కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేయకపోతే పోరాటం తప్పదు

- కార్మికుల కష్టం చేస్తే కాంట్రాక్టర్లు కార్మికుల కష్టార్జితం దోచుకోవడం ఇంకెంతకాలం.- యం.డి.యూసుఫ్ ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు.
- కార్మికుల హక్కుల సాధనకై సమరసిల పోరాటాలకు సిద్ధంకండి.
- ఎం.నరసింహ తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు.- ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాలుగో మహాసభలు ఘనంగా ప్రారంభం. కదం తొక్కిన ప్రభుత్వ ఆసుపత్రుల కాంట్రాక్ట్ కార్మికులు.వరంగల్ జిల్లా కేంద్రంలోని సికెఎం ఆసుపత్రి నుండి వరంగల్ పుర వీధుల్లో భారీ ప్రదర్శన ఎరుపెక్కిన వరంగల్ నగర పురవీధులు.తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్టు వ్యవస్థను రద్దుచేసి కార్పొరేషన్ విధానం అమలు చేయకపోతే కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ప్రత్యక్ష పోరాటాలు తప్పవని ఏ ఐ టు సి రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్ స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.డి. యూసుఫ్ హెచ్చరించారు. తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి రాష్ట్ర నాలుగోవ మహాసభలు వరంగల్ జిల్లా కేంద్రంలో శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాలుగో మహాసభల సందర్భంగా వరంగల్ సీకేఎం ఆసుపత్రి నుండి రాష్ట్ర నలుమూలల నుండి తరలివచ్చిన ప్రభుత్వ ఆసుపత్రుల కాంట్రాక్ట్ పారిశుద్ధ్య సెక్యూరిటీ పేషెంట్ కేర్ వందలాదిమంది కార్మికులు ఎర్ర జెండాలు చేతపట్టి ఎర్ర చొక్కాలు ఎర్ర చీరలు ధరించి కదం తొక్కారు. కార్మిక ర్యాలీలో అగ్ర భాగాన తెలంగాణ ప్రజానాట్యమండలి కళాకారుల డప్పుల దరువులు మహిళ ఆసుపత్రి కార్మికుల కోలాట నృత్యాలతో వరంగల్ నగరం పురవీధుల గుండా భారీ ర్యాలీతో ఎరుపెక్కింది. అనంతరం శ్రీరామ కళ్యాణమండపంలో నాలుగవ రాష్ట్ర మహాసభలు ప్రారంభ సభ జరిగింది. ముందుగా ఏఐటీయూసీ ఎర్ర పతాకాన్ని రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసఫ్ ఆవిష్కరించగా కార్మిక ఉద్యమంలో అశువులు బాసిన కార్మికో ద్యమ అమరవీరుల స్మారక స్థూపానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింహ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కళాకారులు ఆలపించిన పాటలు కార్మికులను ఎంతగానో ఉత్తేజపరిచాయి.

ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య సెక్యూరిటీ పేషంట్ కేర్ సూపర్వైజర్ కార్మికులు ప్రాణాలకు తెగించి రోగుల మలమూత్రాలు ఎత్తిపోస్తు రేయం భవన్లో కనీస వేతనాలకు నోచుకోకుండా కష్టం చేస్తుంటే కార్మికుల కడుపులు మాత్రం నిండటం లేదని ఏజెన్సీ కాంట్రాక్టర్ల జేబుల్లోకి మాత్రం ప్రభుత్వ సంపద వెళుతూ కార్మికుల కష్టార్జితానికి దోచుకుంటున్నారని మండిపడ్డారు. ప్రభుత్వాసుపత్రుల కార్మికులకు ఎలాంటి గుర్తింపు లేకుండా ఉద్యోగ భద్రతకు




నోచుకోకుండా దినదిన గండంగా జీవనం సాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎం.నరసింహ మాట్లాడుతూ:-కేంద్రంలోని మోదీ ప్రభుత్వం తీసుకుంటున్న దివాలా కోరు ఆర్థిక ఉదారవాదం విధానాల ఫలితంగానే కార్మిక వర్గం తీవ్రమైన ఆర్థిక సంక్షోభం ఎదుర్కొంటున్నదని మండిపడ్డారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ సెక్యూరిటీ పేషెంట్ కర్ సూపర్వైజర్ కార్మికుల జీతభత్యాలు చెల్లింపులకై రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఏజెన్సీ విధానం పూర్తిగా లోపభుష్టమైనదని దీని ఆసరాగా చేసుకొని కాంట్రాక్టర్లు అవినీతి అధికారులు లబ్ధి పొందుతున్నారు తప్ప కార్మికులకు మాత్రం ప్రభుత్వాలు తీసుకొచ్చిన జీవోలు ఆదేశాల ప్రకారం మాత్రం వేతనాలు పిఎఫ్ ఈఎస్ఐలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పరాకోరక చెల్లించే వేతనాలు కూడా నెలల తరబడి పెండింగ్లో ఉండడం చేత కార్మికుల కుటుంబం ఇబ్బందుల పాలవుతున్నాయి అనేకమంది ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు కూడా చవిచూశాయని అయినా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకి కార్మికుల సంక్షేమం పట్ల సమగ్రమైన విధానం తీసుకురాలేకపోవడం విచారకరమని అన్నారు. కాలం చెల్లిన పాత ఏజెన్సీలను రద్దుచేసి కార్మికుల 26వేల కనీస వేతనం అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల సాధనకై కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోసిపిఐ జిల్లా కార్యదర్శి షేక్. భాషు మియా ఏఐటీయూసీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం లక్ష్మీబాయి ఉప ప్రధాన కార్యదర్శి హసీనా బేగం ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవిందర్ రెడ్డి వై ఓమయ్య యూనియన్ రాష్ట్ర కార్యదర్శి అల్లా దేవేందర్ రెడ్డి పి సురేష్ వై ఓమయ్య తోటా రామాంజనేయులుసిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండు లక్ష్మణ్. ఎఐటియుసి జిల్లా అద్యక్షులు చెన్న కెశవులు యండి యకుబ్గోవర్ధన్ ఏ పార్వతి భోగి ఉపేందర్ సిర్రా దేవేందర్ రామా రాజేష్ కన్నాకలకోట్ల రాజు సక్కుభయి డి.సంధ్య లావణ్య ఎ రజిత భి సతీష్ కాల్యాణి త్రివేణి సులోచన శోభ శంకర్ మదుశుదనాచారి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ మరియు కౌన్సిలర్ ను సన్మానించిన ఒకటో వార్డు హనుమాన్ మందిర్ కార్యవర్గం

**నీలగిరివార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

ఎల్లారెడ్డి మున్సిపాలిటీ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ గారిని మరియు ఒకటవ నెంబర్ వార్డు కౌన్సిలర్ గాయత్రి శ్యామ్ ను సన్మానించిన పబ్బతి హనుమాన్ మందిరం పాలకవర్గం ఈ సందర్భంగా వార్డులోని సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకురాగా సమస్యలు ఉన్న ప్రాంతాలలో తిరిగి త్వరలోనే పరిష్కారం చేస్తానని అన్నారు అలాగే ఇందిరమ్మ ఇల్లు బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని తెలుసుకొని వెంటనే అధికారులతో అధికారులతో మాట్లాడి ఏదైనా సమస్యలు ఉంటే వెంటనే తీర్చి బిల్లులు ఇప్పించాలని చెప్పారు ఇట్టి కార్యక్రమంలో ప్యాలాల రాములు మరియు ఆలయ కమిటీ అధ్యక్షులు నాగుల నర్సింలు ఉపాధ్యక్షులు బాలరాజ్ కార్యదర్శి ఆంజనేయులు కోశాధికారి కృష్ణ ఎల్లేష్  మరియు కమిటీ సభ్యులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.




# కరీంనగర్‌లో రేపు ఉద్యమకారుల కృతజ్ఞత సదస్సును విజయవంతం చేయండి

**-రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి ఎల్ల పోశెట్టి పిలుపు**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (ఞఖఫ్) వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు, రేపు (ఆదివారం, మార్చి 1) ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న 'ఉద్యమకారుల కృతజ్ఞత సదస్సు'ను భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి ఎల్ల పోశెట్టి పిలుపునిచ్చారు. శనివారం వేములవాడలోని ఉద్యమ కళాకారుల విభాగం ప్రధాన కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆదివారం ఉదయం 10 గంటలకు కరీంనగర్ అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించి, పుష్పాంజలి సమర్పించిన అనంతరం భారీ ర్యాలీ నిర్వహిస్తామని, ఆ తర్వాత కరీంనగర్ ఫిలిం భవన్ నందు కృతజ్ఞత సభ ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ సదస్సులో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉద్యమకారులు, కవులు, రచయితలు, గాయనీగాయకులు, ఒగ్గు కళాకారులు మరియు మహిళా కోలాటం బృందాలు పాల్గొనాలని కోరారు. పాల్గొన్న వారందరికీ ఫిలిం భవన్‌లో భోజన సదుపాయం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ కోఆర్డినేటర్ బొడ్డు రాములు, వెన్నమల్ల వెంకటేష్, రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమ కళాకారుల అధ్యక్షులు వారాల దేవయ్య, ప్రధాన కార్యదర్శి మనువాడ లక్ష్మీనారాయణ, వెదిరే రవి గౌడ్, ఎర్ర రవిరాజు, కూర దేవయ్య, మామిండ్ల సత్తయ్య తదితర జిల్లాల, మండలాల అధ్యక్షులు మరియు ప్రతినిధులు పాల్గొన్నారు.








# తల్లిని కుర్రంగా హత్య చేసి చంపిన కిరాతకుడు కొడుకు

**కోటగిరి, ఫిబ్రవరి 28,**

**నీలగిరి వార్త ప్రతినిధి .**



కోటగిరి గ్రామానికి చెందిన పద్మశాలి మానాజీ, తండ్రి:శంకర్, వయస్సు: 45 సంవత్సరాలు, కులం:పద్మశాలి అనే వ్యక్తి మద్యానికి బానిసై అతని తల్లి అయిన పద్మశాలి భూమవ్వ , వయస్సు: 70 సం. రాలు, కులం పద్మశాలి అనే ఆమెకు తన పెన్షన్ డబ్బులు ఇవ్వమని మరియు ఇల్లు అమ్మేద్దామని తరచూ గొడవ పడేవాడు ఆమె అందుకు ఒప్పుకోలేదు. మానాజీ నిన్న రాత్రి 0930 గంటలకు అతని తల్లిని ఖాళీ కల్లు సీసాతో తల మీద కొట్టి మరియు రోకలి కర్రతో రెండు మూడు సార్లు తలపై కొట్టగా ఆమె చనిపోయింది, తర్వాత, ఎవరు లేని సమయంలో మధ్య రాత్రి మానాజీ మళ్ళీ తల దగ్గర పెట్టిన దీపం నూనెను ఆమె ఒంటిమీద పోసి నిప్పంటించగా ఆమె మెడబాగం దగ్గర కొద్దిగా మరియు రెండు కాళ్ళు మోకాళ్ళ వరకు కాలిపోయినది అని పిర్యాది  పద్మశాలి మాధవ్వ , 50 సంవత్సరాలు, కులం:  పద్మశాలిని  బ్రాహ్మణ గల్లి కోటగిరి గ్రామం మరియు మండలం దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము. ఈ సంఘటన స్థలానికి రుద్రూర్  సిఐ కృష్ణ, ఎస్సై సందీప్, సంకటన స్థలాన్ని పరిశీలించారు.

# సనుగుల ఉన్నత పాఠశాల సనుగులలో జాతీయ సైన్స్ దినోత్సవం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలోని సనుగల ఉన్నత పాఠశాల సనుగులలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా విర్వహించారు సి.వి రామన్ చిత్రపటానికి పూలమాళ వేసి వివిద రకాల భోదనోపకరనాలు ప్రదర్శించారు ఈ సందర్భంగా ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు గుర్రం మల్లారెడ్డి మాట్లాడుతూ భారతీయ భౌతిక శాస్త్రవేత్త ఎఇ ఞఖఝఅ 1928లో కనుగొన్న రామన్ ఎఫెక్ట్ కు గౌరవంగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారని ఆయన ఈ ఆవిష్కరణకు 1930లో నోబెల్ బహుమతిని అందుకున్నారని జాతీయ సైన్స్ దినోత్సవం ఉద్దేశ్యం శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని ప్రజల్లో పెంపొందించడం, విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తి కలిగించడం మరియు పరిశోధనలకు ప్రోత్సాహం ఇవ్వడం. ఈ సందర్భంగా పాఠశాలలు, కళాశాలలు మరియు శాస్త్రీయ సంస్థల్లో సైన్స్ ప్రదర్శనలు, సదస్సులు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించ బడుతున్నాయని అన్నారు మన దేశ అభివృద్ధికి సైన్స్ మరియు సాంకేతికత ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయి. ఆరోగ్యం, వ్యవసాయం, అంతరిక్ష పరిశోధనలు, సమాచార సాంకేతిక రంగాల్లో భారతదేశం విశేష ప్రగతి సాధించింది. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో ముందుకు సాగితే దేశం మరింత అభివృద్ధి సాధిస్తుంది. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకుని సమాజ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కటుకూరి ముఖేష్ అంబటి శంకర్ శ్రీనివాస్, శ్రీలత, గంగ జమున, సుజాత, పద్మ, నాగమణి, హరిష్మా, మాదవి విద్యార్థులు పాల్గొన్నారు.



# శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ విజ్ఞానోత్సవం

**- ఎంఈఓ రమేష్ రాథోడ్, ప్రిన్సిపాల్**

**ఎం. రమేష్ చేతుల మీదుగా ప్రారంభం**

**- నాలుగో తరగతి తులసి నిత్విన్‌కు ప్రత్యేక బహుమతి**

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ విజ్ఞానోత్సవం పురస్కరించుకుని శనివారం సైన్స్ ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు 60కి పైగా నమూనాలు ప్రదర్శించారు. మండల విద్యాశాఖ అధికారి రమేష్ రాథోడ్, ప్రిన్సిపాల్ ఎం. రమేష్ చేతుల మీదుగా ఈ ప్రదర్శన ప్రారంభించారు. ముందుగా భారత శాస్త్రవేత్త సివి.రామన్ చిత్రపటానికి పూలమాల వేసి దీపప్రజ్వలన చేశారు. విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన, సృజనాత్మకత పెంపొందించాలనే ఉద్దేశంతో కార్యక్రమం కొనసాగింది. విద్యార్థి తులసి నిత్విన్ రూపొందించిన నీటి శుద్ధి ప్రాజెక్ట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దీనికి రెండో బహుమతిగా మెడల్, షీల్డ్, ప్రశంసాపత్రం విద్యాధికారి అందజేశారు. కార్యక్రమం అనంతరం ఎంఈఓ అధికారిని ప్రిన్సిపాల్ శాలువాతో సత్కరించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని ఘనంగా ముగిసిన కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, చైర్మన్ మల్లంపల్లి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజియం అరవింద్ రెడ్డి, కోఆర్డినేటర్ నాగరాజు, డీన్ రవి, ప్రైమరీ ఇంచార్జి సునీత తదితరులు పాల్గొన్నారు.




# హర్ష సాయి టెస్ట్ ఆధ్వర్యంలో మోసాలు

**బోధన్, ఫిబ్రవరి 28 ,**

**నీలగిరి వార్త ప్రతినిధి,**



హర్ష సాయి టెస్ట్ ధార గ్రూపు ఏర్పాటు చేసి 348 సభ్యులుగా నియమించి 2000 రూపాయలు ఎవరికి వేస్తారు వారికి 19500 బోనాధికా అందజేస్తామని మా టెస్టు తరపు నుంచి ఇది ఒక ఆఫర్ లభిస్తుందని వాట్సాప్ గ్రూపులో మెసేజ్ చేస్తున్నారు ఇలాంటి వాటికి మోసపోవద్దని వీరి యొక్క న ం బ ర ్ ల ు , 80748400096,7764996680, ఈ నెంబర్లలో వాట్సాప్ గ్రూపులో ఫోన్ పే గాని 2000 నుంచి 1000 వరకు పే చేసుకుని తర్వాత వాళ్లకు కాంటాక్ట్ అవుతాయి వారి కాంటాక్ట్ కావడం లేదు సింపుల్గా ఒక నాలుగు ఐదు కి డబ్బులు వేసామని చూయించుకుంటున్నారు. ఇదంతా ఫేక్ వీరిని పట్టుకోవాలని మీరు నంబర్లను ట్రై చేసి సైబర్ నేరగాళ్ల కింద అరెస్టు చేయవలసినదిగా ఇలాంటి డబ్బులు అన్ని ఎంతో మంది ద్వారా వసూలు చేశారని వేసిన వారు వాపోతున్నారు వారే డబ్బులు వారికి తిరిగి ఇచ్చేలా ఫోన్ చేస్తే ఎలాంటి ఫోన్లు కలవడం లేదు ఈ నెంబర్ల ద్వారా క్రైమ్ పోలీసులు వివరాలు అందుకొని వారిని వెంటనే అరెస్టు చేయాలని ప్రజల కోరుతున్నారు ఇలాంటి మోసపూరితమైన పనులు చేసి వాళ్ళు లాభపడుతున్నట్లు ప్రజలు సమాచారం అందిస్తున్నారు. వారి యొక్క డిపి ఫోటో పెడుతున్నాను 2000 రూపాయల నుంచి 1000 రూపాయల వరకు వేసిన వారి డబ్బులను వెంటనే చెల్లించాలని వారు కోరుతున్నారు ఏంటి పక్షంలో వారి నెంబర్ల మీద కోర్టులో ఆశ్రయిస్తామన్నారు ఇదంతా పోలీసులు చేయవలసిన పని ఇప్పటికైనా పోలీసులు న్యాయం ఇలాంటి వ్యక్తులను అరెస్టు చేసి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుకుంటున్నారు.

# వేములవాడలో ఘనంగా ప్రపంచ టైలర్స్ దినోత్సవ వేడుకలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో ఘనంగా ప్రపంచ టైలర్స్ దినోత్సవం కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించిన లేడీస్ టైలర్ అసోసియేషన్ సభ్యులు టైలర్ దినోత్సవం సందర్భంగా శనివారం రోజున వేములవాడ పట్టణంలో లేడీస్ టైలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు ఒకరినొకరు సీట్లు తినిపించుకున్నారు ఈ సందర్భంగా లేడీస్ టైలర్ అధ్యక్షులు సింగర్ శ్రీను మాట్లాడుతూ టైలర్స్ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు అమెరికా దేశంలో 1819 జన్మించిన విలియమ్స్ అతి చిన్న వయసులోనే 1845 కుట్టు మిషన్ రూపొందించి ఫిబ్రవరి 28న ప్రపంచానికి అంకితమిచ్చాడు ఈ వృత్తి పైన ఎన్నో కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నారు ఈ గొప్ప వ్యక్తిని గుర్తుంచుకొని టేలర్ డే సంబరాలు జరుపుకున్నాము ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వాసం భూమేశ్వర్ అధ్యక్షులు సింగర్ శ్రీను క్యాషియర్ పాషా ప్రధాన కార్యదర్శి కోడం సురేష్ ఉపాధ్యక్షులు గుడిసెల ఆశ పచారా కార్యదర్శి సతీష్ యూనియన్ సభ్యులు గణేష్ భాగ్యశ్రీ మానస కావ్య తదితరులు పాల్గొన్నారు.



# తోట రామకృష్ణని సన్మానించిన పలువురు ప్రముఖులు

**కొవ్వూరు నీలగిరి పడతా వదిన**

తాళ్లపూడి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తోట రామకృష్ణ  నియమితులైన సందర్భంగా తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామంలో వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన కరిబండి విద్యాసంస్థల డైరెక్టర్ స్వామి. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా కాపు సంఘం వైస్ ప్రెసిడెంట్ వనిమిరెడ్డి శ్రీను,తాళ్లపూడి మండలం కాపు సంఘం అధ్యక్షుడు నామా ప్రకాశం, యండపల్లి కృష్ణార్జునులు పాల్గొన్నారు.



# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలం ఐ పంగిడి గ్రామంలో సీఎం శ్రీ ఉన్నత పాఠశాల లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. మానవ దేహంలోని గుండె, కిడ్నీ, నాడీ వ్యవస్థ, విసర్జక వ్యవస్థ, కణజాల నిర్మాణం, మైక్రోస్కోప్, పుష్పము నిలువు కోత, పర్యావరణ పరిరక్షణ కు సంబంధించిన చిత్రాలను రంగు రంగుల ముగ్గులతో వేసి అందంగా ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీలు పోటీపడి రంగోలి లో ఉత్సాహంగా ముగ్గులు వేశారు. విద్యార్థులు రకరకాల మోడల్స్ను తయారుచేసి ప్రదర్శించారు కార్యక్రమమును ముందు నోబెల్ ప్రైజ్ గ్రహీత, భారతరత్న అవార్డు గ్రహీత స్వర్గీయ సి. వి. రామన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన ప్రధానోపాధ్యాయులు మంగిన శ్రీరామారావు, వేడుకలను ప్రారంభించారు. సైన్స్ ఉపాధ్యాయునీలు రామన్ ఎఫెక్ట్ గురించి జే. కళావతి బి. సుసన్నారాణి, కే లక్ష్మీ అరుణకుమారి, కే రాజులమ్మ విద్యార్థులు శాస్త్రీయ దృక్పధం అలవర్చు కోవాలని సూచించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాజెక్టులను పిల్లలు చేత ప్రదర్శింప చేశారు. అనంతరం పాఠశాలలో పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో షేక్ రషీదా, వి. పీ. పీ. శాస్త్రి, పి. వీ. రవికుమార్, ధనరాజు, మధులత, కృష్ణవేణి, వీ. లలిత. వెంకటరావు, పీడీలు నాగేంద్ర రవికుమార్, అచ్చయ్య పాల్గొన్నారు.







# టీడీపీలో చిచ్చు పెడుతున్న ఇసుక ర్యాంపుల్లో తవ్వకాలు

**కొవ్వూరు నీలగిరి వార్తా పదినది**

కొవ్వూరు నియోజకవర్గం లోని తాళ్లపూడి మండలం లోని టీడీపీ లో వర్గ విభేదాలు మరో సారి భగ్గుమన్నాయి. వర్గ విభేధాలతో పాటు, సామాజిక పరమైన విభేదాలకు కూడా తెర తీశాయి. టీడీపీ లో వున్నా ప్రతిపక్షం మాదిరిగా తమ పరిస్థితి ఉందని తాడిపూడి కి చెందిన నామా సురేంద్ర, సిద్ధన రాధాకృష్ణ తదితరులు వెల్లడిస్తు న్నారు. తాళ్లపూడి మండలం లోని తాడిపూడి ఇసుక ఓపెన్ రీచ్ లో తవ్వకాలు పై టీడీపీ లోని ఒక వర్గం బహిరంగంగానే ఆరోపణలకు దిగింది.
నిన్న వేగేశ్వరపురం ఎత్తిపోతల పధకం విషయం లోను, నేడు తాడిపూడి ఓపెన్ ఇసుక రీచ్ విషయం లోను వర్గ విభేదాలు బహిర్గతమయ్యాయి. ఉచిత ఇసుక ముసుగులో అక్రమ తవ్వకాలు జోరుగా సాగుతున్నాయని, నిబంధనలకు విరుద్ధంగా గోదావరి నదీ గర్భంలోకి కిలోమేటర్లు మేర భారీ యంత్రాలను వినియోగించి, చట్రు రాళ్లతో రోడ్లు వేసి ఇసుక తవ్వ కాలను సాగిస్తున్నారని ఆరోపించారు. ఈ ఓపెన్ ఇసుక ర్యాంపు నుంచి తరలిస్తున్న ఇసుక ఏలూరు జిల్లా పేరుతో వందలాది లారీలు నిత్యం రాత్రి పగలు అనే తేడా లేకుండా తరలించేస్తున్నారని అన్నారు. ఏలూరు జిల్లా పేరుతో తెలంగాణకు తరలిస్తున్నారన్న ఆరోపణ చేశారు.
అయితే గోదావరిలో 10 నుంచి 15 అడుగుల లోతు వరకు ఇసుక తవ్వకాలు చేస్తున్నారు. దింతో పెద్ద పెద్ద గోతులు గా ఏర్పడి ప్రమాద భరితంగా మారనున్నాయని, గత శివరాత్రి సమయము లో జరిగిన ప్రమాదం గుర్తు చేశారు. ఇసుకను ఏకంగా 15 అడుగుల లోతు తవ్వుతున్నారన్నారని ఎటువంటి



బిల్లు లేకుండా తరలిస్తున్నారని, అయితే సంబంధిత అధికారులు ఎవరూ కూడా పట్టించుకోలేదన్నారు.
అక్రమ రవాణా కోసం ప్రశ్నిస్తే బెదిరింపులకు దిగుతున్నారని,
తాము తెలుగుదేశం పార్టీకి సంబంధించిన వారమైనా సరే ప్రతిపక్ష హోదా ప్రదర్శించవలసి వస్తుందని, తాడిపూడి రీచ్ లో అన్నదేవరపేట నాయకులుకు పనేమిటని ప్రశ్నిస్తున్నారు. ఇతర గ్రామాల నుంచి వచ్చి ఇసుక వ్యాపారం చేసి డబ్బులు దండుకుంటున్నారు. ఈ విషయంపై మమ్మల్ని బెదిరిస్తున్నారని జిల్లా అధికారులకు, పార్టీ ముఖ్య నాయకులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ ఇసుక వివాదం ఎక్కడి కి వెళుతుందో నని నాయకులే చర్చించుకుంటున్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముప్పిడి




తాళ్లపూడి తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామంలో శనివారం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు కూటమి నాయకులతో కలిసి లబ్ధిదారులు ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కుటమి ప్రభుత్వం అర్హులైన అందరికీ ఒకటో తారీఖున పెన్షన్ పంపిణీ చేస్తున్నామని ప్రతి కుటుంబం ఆనందంగా సంతోషంగా ఉండాలని కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఆయన అన్నారు

**పిల్లల సంఖ్య పెంచకుంటే ఎలా?**

అంగన్వాడి కి వచ్చే పిల్లల సంఖ్య పెంచకపోతే ఎలా అని? కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామం లోని అంగన్వాడీ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ప్రభుత్వం వీటి కోసం ఎంతో డబ్బు ఖర్చు పెడుతోందని, పిల్లల సంఖ్య పెరగకపోతే అంగన్వాడీ కేంద్రాల సంఖ్య తగ్గించేస్తామని ఎమ్మెల్యే హెచ్చరించారు.

స్వచ్ఛ రదం తో ఎన్నో ఉపయోగాలు .
పొంచి ఉన్న ప్లాస్టిక్ ముప్పు నుండి తప్పించు కునేందుకు, అలానే చెత్తను వీధుల్లో ఎక్కడ పడితే అక్కడ పడవేయ కుండా ఉండేందుకు స్వచ్ఛ రధాలు వినియోగాడతాయని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు పేర్కొన్నారు. మండలానికి ఒక స్వచ్ఛ రథాన్ని ఏర్పాటు చేసి బయట పడేసే అట్టలు కానీ ప్లాస్టిక్ వస్తువులు కానీ వాటిని స్వచ్ఛరథం వచ్చినపుడు అప్పగిస్తే, వాటికి ప్రత్యామ్నాయంగా ఇంట్లో వాడుకునే వస్తువులను ఇస్తారని , దీనివల్ల గ్రామాలు




శుభ్రతగా ఉంటాయి, ఒక వ్యక్తికి ఉద్యోగం, బయటపడేసే చెత్తకు విలువ పెరుగుతాయని ఆయన అన్నారు. స్వచ్ఛ రథాన్ని వినియోగిన్చుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమాల్లో ఎన్డీయే కూటమి నాయకులు కోటారు వెంకట్రావు, కాకర్ల సత్యేంద్ర, కైగాల శ్రీనివాస్ కూచిపూడి గణపతి, కూచిపూడి లక్ష్మణ రావు, ఇందుగుల రామకృష్ణ , చెవ్వూరి రాము, ఎలుగుబంటి బాలకృష్ణ, పలుగ్రామల టీడీపీ ప్రముఖులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

## చేసిన కూటమి నాయకులు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలం ఐ పంగిడి గ్రామంలో కూటమి నాయకులు శనివారం ఉదయం నుండి పెన్షన్ పంపిణీ చేశారు. ఒకటో తారీకు సెలవు దినం సందర్భంగా ఒకరోజు ముందుగానే లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. పంగిడి గ్రామంలో ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు లబ్ధిదారులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదలకు సకాలంలోపెన్షన్లు అందేలా చేస్తున్నారని ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి కొవ్వూరు మండల తెలుగు యువత అధ్యక్షులు ఏఎంసీ డైరెక్టర్ మరియు కొవ్వూరు నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జొన్న బాలకృష్ణ జనసేన నాయకులు కొప్పాక విజయ్ కుమార్ బిజెపి నాయకులు పెరిగిపోతురాజు పెరుగు శివ వాసిరెడ్డి వెంకటేష్, మరియు కూటమి నాయకులు కార్యకర్తలు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# మాంటిస్సోరి స్కూల్లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**


తాళ్లపూడి జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో సైన్స్ డే కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 సైన్స్ ప్రాజెక్టులు ప్రదర్శించారు. విద్యార్థులు తమ అద్భుతమైన సృజనాత్మకత, ఆలోచనా శక్తి మరియు శాస్త్రీయ దృక్పథాన్ని ప్రదర్శిస్తూ ఎంతో ప్రతిభ చూపారని కరస్పాండెంట్ వివి అనీష్ తెలిపారు. వారి వినూత్న ఆలోచనలు, ప్రాయోగిక నమూనాలు మరియు పరిశోధనాత్మక ప్రాజెక్టులు అక్కడికి వచ్చిన వారిని ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా విద్యార్థులు తయారు చేసిన రోబో ప్రాజెక్టు, సోలార్ సిస్టం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ వి. వి. అనీష్ విద్యార్థుల సృజనాత్మకతను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరింత కొత్త ఆవిష్కరణలు చేయాలని , శాస్త్ర రంగంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**


కొవ్వూరు మండలం కాపవరం గ్రామంలో కొవ్వూరు మండల జనసేన పార్టీ సొసైటీ అధ్యక్షులు సుంకర సత్తిబాబు శనివారం ఉదయం నుండి కాపవరం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు లను పంపిణీ చేశారు. ఒకటో తారీకు సెలవు దినం సందర్భంగా ఒకరోజు ముందుగానే లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పథకం పేరు మార్పు

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఇక భారత్ వికాస్ జి రాంజీ పేరు తో నిర్వహిస్తారని తాళ్లపూడి ఎంపీడీఓ వేణుగోపాలరెడ్డి వెల్లడించారు. ఆ పథకం ద్వారా జరిగే పనులు, కలిగే లబ్ది, ఇతర ప్రయోజనాలు, వాటి నిర్వహణ వంటి అంశాలను మార్పు చేస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు ఇక పై ఈ పథకం కొనసాగుతుందన్నారు. ఈ పథకం కోసం ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గ్రామ గ్రామాన సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంపీడీఓ తో పాటు ఏ.పి.ఓ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.




# నూతన వధూవరులను ఆశీర్వదించిన వైసీపీ యువ నాయకులు వై. ధరణిధర్ రెడ్డి

**మంత్రాలయం, ఫిబ్రవరి 28 నీలగిరి వార్త**

మంత్రాలయం మండల కేంద్రంలోని రాంపురం రెడ్డి సోదరుల అభిమాని భీమేష్ కూతురి రిసెప్షన్ వివాహ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను సాయి మాధురి, ఉరుకుంద దంపతులను వైసిపి యువ నాయకులు వై. ధరణిధర్ రెడ్డి ఆశీర్వదించారు. ఇరువురు సుఖ సంతోషాలతో జీవించాలని ఆయన దీవించారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య వైసిపి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

